ఆంధ్రానేపథ్య కేంద్రము
ఫ్రాంచీలు
పటూరు రోడ్ — విజయవాడ-2
మెయిన్ రోడ్ * చీరాల.
ఇనుప పెట్టెలు, ఉక్కు బీరువాలు, ఆఫీసు ఫర్నిచరు, మొదలగునవి... అనేక సంవత్సరముల అనుభవంతో తయారు చేసి ఇవ్వబడును.
నేడే సంప్రదించండి!
టెలి. 1441 టెలిగ్రా-2002

ఆంధ్రపత్రిక

301614

Regd. No. M 1118
FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO
సంపుటం 50 : సంచిక 235

కె. వీరరాఘవగారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను బాగా నియమము - శిరస్సును చల్లగా నుంచును

శుక్రవారం 29-11-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు



అమెరికా అధ్యక్షుడు కీ॥ శ్రీ కెనెడీ శవపేటికవెంట, కాపిటల్ బిల్డింగ్‌నుంచి పెయింట్ మాత్యూస్ రోమన్ కాథలిక్ చర్చికి అంత్యక్రియలకై తీసుకువెడుతుండగా పెద్ద పూరేగింపు జరిగింది. —యు. పి. ఐ.]

పంచాయతీలకు రెట్టింపు ఆర్థిక సహాయం

ప్రభుత్వాల కర్తవ్యం: సంతానం సంఘం సిఫార్సు

గుడిసెలపైకూడా పన్నుకు సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 28 :

పంచాయతీలకు ఇటు రాష్ట్రప్రభుత్వాలు అటు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సహాయాన్ని ఇప్పటికన్నా రెట్టింపుచేసి, కొనసాగించవలసి వుంటుందని సంతానం సంఘంవారు సూచించారు. పంచాయతీలకు ఎక్కువ సహాయాన్ని సమకూర్చని పక్షంలో అవి తమ విధ్యుక్త ధర్మాలను సరిగ్గానిర్వర్తించలేవు అని గూడా ఈ సంఘంవారు తమ నివేదికలో పేర్కొన్నట్లు తెలియవచ్చింది.

కేంద్ర సమాజవికాసశాఖవారు ఈ బృందాన్ని 1962 లో పంచాయతీరాజ్య ఆర్థిక వ్యవహారాలనుగూర్చి పరిశీలించి తగు సిఫార్సులు చేయవలసిందిగా కోరుతూ నియమించారు. దీనికి అధ్యక్షులుగా శ్రీ సంతానం నియమితులైనారు. వీరు జమ్మూ-కాశ్మీర్, గుజరాత్ కేంద్రపాలితప్రాంతాలుతప్ప, తక్కిన అన్నిరాష్ట్రాలలోను పర్యటించారు. వ్యవధి చాలనందున పైనపేర్కొన్న రాష్ట్రాలలో, ప్రాంతాలలో పర్యటించలేదు. అయితే ఆ రాష్ట్రాలనుంచి నివేదికలు తెప్పించి, ఈ బృందంవారు, తమ నివేదికను తయారుచేయక ముందు, వాటిని పరిశీలించారు.

తలకు రూపాయిచొప్పున

ఇప్పుడు పంచాయతీలకు రాష్ట్రప్రభుత్వాలేమి, కేంద్రంనుంచి, తలకు 1 కి 50 నయాపైసలచొప్పున సహాయాన్ని సమకూరుస్తున్నాయి. సంతానంబృందంవారు తమ నివేదికలో ఈ సహాయం తలకు రూపాయిచొప్పున జరగాలని సూచించారు. ఇది కనీస సహాయంగా ఉండాలన్నారు.

ఈ సిఫార్సునుగనుక ఆమోదిస్తే, దేశంలోని అన్నిపంచాయతీలలోను బ్రహ్మాండమైన మానసికపరివర్తనం కల్గుతుందని సంతానం బృందంవారు తమ నివేదికలో నిశదంచేశారు.

గుడిసెలపై పన్ను విధింపు సూచన

స్థానిక పరిస్థితులనుబట్టి పంచాయతీలు ఈ కొత్త పన్నులను విధించాలని గూడా ఈ బృందంవారు సూచించారు. ఇందులో రాష్ట్రాలు ప్రతిమటించగల సిఫార్సులు కొన్నివున్నట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా గుడిసెలపై పన్ను విధింపు సూచన ఆటువంటిది. ఇంతవరకు ఈ గుడిసెలపై పన్నులేదు. పన్ను విధించాలని వీరు సూచించారు. ఇట్టివే మరికొన్ని ప్రతిపాదనలుగూడా ఈ బృందంవారు ప్రజలు, రాష్ట్రాలు, ప్రభుత్వాలుగూడా విమర్శించదగినవిగా ఇవి వున్నట్లు తెలుస్తున్నది.

కొన్ని రాష్ట్రాలలో పంచాయతీల వ్యవహారాలలో రెవిన్యూ అధికారుల ప్రమేయం అధికంగా వుంది. సంతానం బృందంవారు తమ నివేదికలో ఈ తంతును గట్టిగా విమర్శించారు. కొన్ని రాష్ట్రాలలో పశువులపై విధించే అపరాధపు సుంకం వసూలు వ్యవహారం అంతా రెవిన్యూ అధికారుల చేతుల్లో వుంది. ఇది ఇట్లా వుండటంవల్ల పంచాయతీల ప్రాముఖ్యం దెబ్బతింటున్నదని ఈ సంఘంవారు పేర్కొన్నారు.

ఐ. పి. ఎన్[

పాకిస్తాన్‌కు ఆయుధాలు

రష్యా ఆందోళన

మాస్కో, నవంబర్ 28 :

పాశ్చాత్య రాజ్యాలు పాకిస్తాన్‌కు కొత్త ఆయుధాలు, అధునాతనమైన విమానాలను సమకూరుస్తూవుండటం చూచి రష్యాగూడా ఆందోళన పడుతున్నట్లు తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు ఈ రాజ్యాలు ఇట్లా ఆయుధాలను సమకూరుస్తూ వున్నందువల్ల భారత ఉపఖండంలో ఆయుధాల సిద్ధాంతం వ్యత్యస్తం అయిపోతుందేమోనని సోవియట్ వర్గాలు భయపడుతున్నాయి. ఈ పరిస్థితులో భారతదేశం గూడా తన సైనికసంపత్తిని పెంచుకోవాలి, తటస్థవైఖరిని దృఢంచేసుకోవాలని వీరు అంటున్నారు.

భారతదేశంమీద మైనా ఇంకో దాడిచేసేందుకు ఇప్పుడు తెగబడుతుందని వీరు అనుకోవడం లేదు. అయినా భారతదేశం తన బలాన్ని పెంచుకోకతప్పదని అంటున్నారు.

తిరిగి బి. ఆర్. సేన్ ఎన్నిక

రోమ్, నవంబర్ 28 : ప్రపంచ ఆహార సంస్థ అధ్యక్షుడుగా తిరిగి శ్రీ బినయ్ రంజన్ సేన్ ఎన్నిక అయినారు. ఆయన అభ్యర్థిత్వానికి అనుకూలంగా 79 ఓట్లు, వ్యతిరేకంగా 4 ఓట్లు వచ్చాయి. 7 రాష్ట్రాలు ఎటూ ఓటు వేయలేదు.

1956 లో ఈ సంస్థకు ఆయన మొదటిసారి అధ్యక్షులైనారు. 1960 లో ప్రథమ పర్యాయం తిరిగి ఎన్నిక అయినారు.

ప్రపంచ ఆహారసంస్థ మండలి అగ్రాసనాధిపతిగా శ్రీ లూయీ మైర్ (స్విట్జర్లాండ్) స్థానంలో శ్రీ జియో జెవ్ ఖలీల్ హా రేయూ (లెబనాన్) ఎన్నిక అయినారు.

నీగ్రోలకు సమానహక్కులు: కాంగ్రెస్‌కు జాన్సన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, నవంబర్ 27 :

అమెరికాలో జాతి, శరీరవర్ణము ఆధారంగా కొనసాగుతున్న విడుకులను తక్షణం పూర్తిగా నిర్మూలించవలసిన అవసరాన్ని గూర్చి అధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్సన్ కాంగ్రెస్ ఉభయసభల సమష్టిసమావేశంలో ఉద్ఘాటించారు. ఇందుకు సంబంధించిన బిల్లును ఆమోదించినప్పుడే కీ॥ శ్రీ॥ కెనెడీని నిజంగా అమెరికా గౌరవించిందన్న మర్యాద ఏర్పడుతుందన్నారు.

"నీగ్రోలకు సమానహక్కుల కోసం శ్రీ కెనెడీ నిరంతర పోరాటం సాగించాడు. అంతకు ఒక బిల్లునుకూడా ప్రతిపాదించారు. నామటుకు నేను 1957 లో ఈ సమానహక్కుల చట్టం అవసరాన్నిగూర్చి విజ్ఞప్తిచేసివున్నాను. 1960 లో గూడా దీనినిగూర్చి అభ్యర్థించాను. ఇప్పుడు మళ్ళీ అభ్యర్థిస్తున్నాను. అమెరికాలో అందరికీ సమానమైన హక్కులను నమకూర్చడంవల్ల ఇక్కడ దేశంలోనేగాక, అక్కడ బయట ప్రపంచంలోగూడా మనకు ఎంతో బలం చేకూరుతుంది" అన్నారు.

దక్షిణ వియత్‌నామ్‌నుంచి పశ్చిమ బెర్లిన్ వరకు అమెరికా యిచ్చిన హామీలను తాము నిలబెట్టుకలమనినొగూడా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ విశదం చేశారు.

శ్రీ జాన్ కెనెడి ఉద్దేశాలను, ఆశయాలను కార్యరూపంలో పెట్టవలెనని, పెట్టితీరగలమని శ్రీ జాన్సన్ వక్కాణించారు.

విద్వేషము, దౌష్ట్యము, దౌర్జన్యము ప్రచారం చెయ్యడాన్ని అంతమొందించవలసిందని కొత్త అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు.

అమెరికా కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో యిచ్చేందుకై తయారుచేసిన ప్రసంగంలో ఆయన వైవిధంగా పేర్కొన్నారు.

కెనెడి విధానాలను తన ప్రభుత్వం అనుసరించ గలదని, శాంతికి నిరంతరాన్వేషణ చెయ్యగలదనికూడా శ్రీ జాన్సన్ విశదం చేశారు.

దేశీయ వ్యవహారాలుగురించి శ్రీ జాన్సన్ ప్రస్తావించి పౌరస్వత్వాల బిల్లును వీలైనంత త్వరగా ఆమోదించడమే కెనెడి జ్ఞాపకార్థానికి ఘనమైన నివాళి కాగలదని అన్నారు. ఈబిల్లుకోసం కెనెడిపడిన శ్రమను ప్రస్తుతించారు.

జాతివర్ణ విచక్షణలను రూపుమాపడం ద్వారా ముందుకు సాగిపోవాలి అంటే పౌరస్వత్వాల బిల్లును చట్టం చెయ్యాలని 1957 లో పలె, 1960 లోపలె తిరిగి ఇప్పుడు అభ్యర్థిస్తున్నా నన్నారు. దేశవిదేశాలలో అమెరికాబలం పెరగడానికి ఇంతకు మించినకార్యం వేరొకటి లేదన్నారు.

కెనెడి తలపెట్టిన నూతన పెద్ద ప్రణాళికలకూడా శాసనరూపమివ్వవలెనని శ్రీ జాన్సన్‌కోరారు. 1100 కోట్లడాలర్ల మేరకు ఆదాయపన్ను తగ్గించాలని కెనెడి అడిగిన విన్నారు.

ఇందుకు సంబంధించిన బిల్లుకూడా ఆమోదింపబడుతుంటే ఇప్పటి ఉద్యోగులకు మరింత భద్రత సమకూరగలదని ప్రత్యేకించి నిరుద్యోగులకు కొంతవరకు పరిష్కారంకాగలదు శ్రీ జాన్సన్ అన్నారు.

"ఒక్కముక్కలో చెప్పాలంటే ఇది విలంబరహిత చర్యకు సమాధానంగా మంత్రి యూనకు సమయంకాదు; కార్యాచరణకు మంచి సమయం" అని అమెరికా అధ్యక్షుడు ఉద్బోధించారు.

ఈ కాలంలోని మహా నాయకుడు కెనెడి ఈ కాలపు మహోన్నతస్థాన చర్యలవల్ల మరణించినా ఆయనమాటలు, ఆయనచేత ఆమోదమని, మానవజాతి మనఃపథంలో ఆయన చిరంజీవేనని శ్రీ జాన్సన్ పలికారు.

"జాన్ కెనెడి నాయకత్వంలో అమెరికా శాంతిని అన్వేషించే సాహసము, యుద్ధానికి సన్నద్ధమయ్యే తెగువా రెండూ కలిగివున్నదని నిరూపితమైనది.

"ఇప్పుడు అమెరికా దక్షిణ వియత్‌నామ్‌నుంచి పశ్చిమ బెర్లిన్‌వరకు కలహామీలను పాటించి తీరుతుంది.

"శాంతి కృషిని మరింత తీవ్రంచేద్దాము. మనతో వికీభవించిన వారితోకూడా సమాధానానికి ప్రయత్నిస్తాము. అందరికీ సంబంధించిన కార్యక్రమాలలో ఉద్యమాలలో మనతో చేతులు కలిపి వారివట్ల ఉదారంగా వ్యవహరిస్తాము. అంతేకాదు విధేయత కలిగివుంటూనూ కూడా.

"జాతీయ ప్రయోజనాలను రక్షించుకోడానికి మనం సంసిద్ధులమై వుండాలి. అందరి ప్రయోజనాలకూ పాటుపడాలి."

"మన సాధనాన్ని పటిష్టం చేయదలచినవారు మనం బలిష్ఠులమని గ్రహించాలి. మా వద్ద మనతో మైత్రి చెలరుకొన గోరువారు అది గౌరవప్రదమైనది కాగలదని యెంతమాత్రమూ కూడా."

"అమెరికాలోను, ఇతర దేశాలలోను దారిద్ర్యం, వ్యాధి మున్నగునవి తొలగించేందుకు ఇకముందుకూడా కృషి సాగించగలము."

"నాపై పడిన గురుతర బాధ్యత నిర్వహణలో అమెరికనులందరి సహాయమూ కావాలి."

దక్షిణాఫ్రికాకు సామగ్రి సప్లయి ఆపివేయాలి

సమితికార్యాలయం, నవంబరు 28:

దక్షిణాఫ్రికాకు ఆయుధ సరఫరాపై పెట్టిన కట్టడిని మరింత బిగువుచేయాలనీ, కీలకవస్తువులు సరఫరాపైకూడా కట్టడి పెట్టాలనీ భద్రతామండలి సమావేశంలో టునీసియా, లైబీరియాల ప్రతినిధులు కోరారు.

జాతి వివక్షణ విషయంలో సమితి చేసిన తీర్మానాలను దక్షిణాఫ్రికా ఖాతరు చేయనందున ఆదేశంపై ఇంకేచర్యలు తీసుకోవాలో ఆలోచించేందుకు భద్రతామండలి పూనుకున్నది. భారత్ సహా 32 ఆసియా ఆఫ్రికాదేశాలు కోరికపై ఇది జరుగుతున్నది. ఈసమావేశం మండలి అధ్యక్షుడైన బ్రిటన్ ప్రతినిధి సర్ పాట్రిక్‌డీన్ అగ్రాసనాధిపత్యం వహించారు.

సమావేశ ప్రారంభంలో అధ్యక్షుడు, కెన్యా మృతినిగూర్చి ప్రస్తావించి, ఆయనకుజోహారు అర్పించారు. అమెరికా ప్రతినిధి స్టీవన్‌సన్ సంతాపం ఒకప్రకటనచేశారు.

అటుపైన అధ్యక్షుడు భారత్, లైబీరియా, మడగాస్కర్, సిరియా, టునీసియాల ప్రతినిధులను ఓటుచేసే హక్కులేకుండా సమావేశంలో పాల్గొనేందుకు అహ్వానించారు. భారత్ తరఫున శ్రీమతి విజయలక్ష్మీపండిట్ హాజరైనారు. ఈ విషయంలో అనక్కర్లగల దేశాలుగా చర్చలో పాల్గొనేహక్కును ఈదేశాలు కోరాయి. దక్షిణాఫ్రికా ఈ సమావేశాన్ని బహిష్కరించింది.

ఇది మండలి 1073 వ సమావేశం. ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ మండలి ఈవిషయమై గత ఆగస్టులో చేసిన తీర్మానం ఫలిత వర్తమాన సాధనాలను వివరించుతూ ఒక నివేదికను సమావేశంముందు ఉంచారు. అది ప్రాతిపదికగా చర్చ ప్రారంభమైంది.

లైబీరియా విదేశాంతర్మంత్రి యుదోల్ఫ్ గ్రైస్ మాట్లాడుతూ టునీసియా విదేశాంతర్మంత్రి మోంగే సలీమ్ మాట్లాడినతర్వాత సమావేశం శుక్రవారానికి వాయిదాపడింది. ఆరోజున భారత్ ఘనా మాట్లాడవలసివుంది.

దక్షిణాఫ్రికావట్ల అనుసరించే విధానం సందర్భంలో లాభాలూ, ఉద్యోగాలనే ప్రధానంగా పెట్టుకోరాదనీ, అదేశం తన విధానాలను మార్చుకొనేటట్లు ఇప్పుడు ఏ చర్యా చేయకపోతే, హింసాపూరితమైన జాతి సంఘర్షణ తప్పదనీ, అది ఆదేశానికి మాత్రమే పరిమితమై వుండక ఆఫ్రికాఖండాన్ని, ప్రపంచాన్నీ కూడా చుట్టబెడుతుందనీ శ్రీ గ్రైస్ పాశ్చాత్యదేశాలవారిని హెచ్చరించారు.

రెండవప్రపంచ యుద్ధానికి ముందు వివిధ దేశాల పెద్దలు హిట్లర్ చెబుతున్న మాటలను నిర్లక్ష్యంచేసి, అతన్నేదోదారికి తీసుకురావచ్చునని భ్రమపడినందువలనే ఆ యుద్ధం సంభవించినదనీ, ఇప్పుడు మళ్ళీ అటువంటి పొరపాటు—అంటే దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని బుజ్జగించి దారికి తీసుకురావచ్చుననుకోవటం—చేయరాదనికూడా అయన అన్నారు.

టునీసియా ప్రతినిధి శ్రీ సలీమ్ ఇట్లా అన్నారు: గత ఆగస్టులో ఈ మండలిచేసిన తీర్మానం దక్షిణాఫ్రికాకు ఆయుధ సరఫరాపై కట్టడి పెట్టింది. కాని గమిని సభ్యత్వంకల దేశాలు అన్నీ ఆ కట్టడిని పాటించలేదు. అది వివాదకరం. ఆ కట్టడిని మరింత బిగువుచేసి అమలుచేయాలి. పై ఆదేశానికి కీలక పదార్థాలు ఏమీ సరఫరాకాకుండా కూడా కట్టడిచేయవలసిన తరుణం వచ్చింది.

ఇదిట్లావుండగా మండలిలో ఇప్పుడు సభ్యత్వంకలిగివున్న నార్వే ఒక సవరణతో ఒక ముసాయిదా తీర్మానాన్ని తయారుచేసి, మండలి సభ్యులకూ, అనక్కర్లగల ఆసియా ఆఫ్రికాదేశాలకూ అంతరంగికంగా అందజేసినట్లు తెలిసింది. ఆ తీర్మానం వివరాలు ఇంకా తెలియలేదు. కాని ఆయుధాలూ, మందుగుండుసామాను తయారుచేయటానికి ఉపకరించే పరికరాలనూ, సదర్భాలనూ దక్షిణాఫ్రికాకు అమ్మటంగాని, సంపటంగాని వెంటనే నిలిపివేయవలెనని సభ్యత్వంగల దేశాలన్నిటినీ ఆ తీర్మానం కోరుతున్నట్లు విదితమైంది.

పచ్చేఏడు భారత్‌లో జాన్సన్ పర్యటన

వాషింగ్టన్, నవంబర్ 28 : వచ్చే ఏడు అమెరికా కొత్తఅధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్సన్ భారతదేశం, పాకిస్తాన్ మొదలైన ఆసియాదేశాలలోను, పశ్చిమ ఐరోపాలోను పర్యటించవచ్చునని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

ఈ సందర్భంలో ఆయన దక్షిణవియత్నాంలోగూడా ఆగగలరని తెలుస్తున్నది.

అయితే ఆయన ఎప్పుడు ఖచ్చితంగా ఈ పర్యటనకుదిగేది తెలియడంలేదు గాని, బహుశా 1964 మార్చిలో ఇది ప్రారంభం కావచ్చునని అంటున్నారు.

పదేళ్లలో కేంద్రప్రభుత్వ ఉద్యోగులందరికీ ఇళ్లు

న్యూఢిల్లీ, నవంబరు 27 : ప్రభుత్వోద్యోగులకు గృహనిర్మాణకార్యకలాపాలు ఇకమీదట ఉధృతంగా కొనసాగగలవని గృహనిర్మాణ, పునరావాసశాఖ మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా నేడు లోక్‌సభలో తెలియజేశారు. ప్రస్తుతం కొరతగావున్న దాదాపు 75 వేల నివాస గృహాలు పదిసంవత్సరాలలోగా తయారవుతాయని ఆశిస్తున్నా నన్నారు.

స్థిరాస్తులను అడగటానికి, స్వాధీనపరచటానికి సంబంధించిన చట్టాన్ని (1952) ఆరు సంవత్సరాలు పొడిగించగోరే బిల్లుపై జరిగిన చర్చకు సమాధానంగా మంత్రి యూనగతి వెల్లడించారు. బిల్లును సభ ఆమోదించింది.

యూనియన్ ప్రభుత్వ కార్యకలాపాలకు స్థిరాస్తులను అడగటానికి స్వాధీనపరచుకోటానికి చట్టం, కేంద్రానికి అధికారం యిస్తున్నది.

రు 100 కోట్లు ఖర్చుకాగల ఒక గృహనిర్మాణ పథకాన్ని గురించి ప్రణాళిక సంఘంతోను, ఆర్థిక శాఖతోను చర్చించి ఉన్నామనీ వారి వైఖరి చాలా సహాయకరంగా ఉన్నదనీ శ్రీ ఖన్నా చెప్పారు.

మూడు ప్రణాళికలలోను గృహనిర్మాణానికి కేటాయింపు క్రమంగా తగ్గుతూ వచ్చిందంటూ కొత్త సాధన సంపత్తి లభించగలదనే హామీతో, గృహనిర్మాణానికి మరింత ఎక్కువ ప్రాధాన్యం యివ్వవలసినదిగా రాష్ట్రాలకు వ్రాసి ఉన్నామన్నారు.

మొత్తంమీద ప్రజల, ముఖ్యంగా తక్కువ జీతాలు లభించే ఉద్యోగులకు గృహాలు నిర్మించవలసిన అవసరాలను నిర్లక్ష్యం చేస్తున్నట్లు చాలామంది సభ్యులు, ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.

వరదనిరోధక పథకాలకు అదనంగా రు. 25 లక్షలు

ప్రణాళికా సంఘానికి రాష్ట్రప్రభుత్వం అభ్యర్థన: వరదనష్టంపై శాసనసభ చర్చ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 27 :

వరదనిరోధక పథకముక్రింద అదనముగా రు. 25 లక్షలు ఈ రాష్ట్రానికి సమకూర్చవలసిందిగా ప్రణాళికా సంఘాన్ని కోరినట్లు రెవిన్యూమంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి నేటి సాయంత్రము శాసనసభలో వెల్లడించారు.

తృతీయ ప్రణాళికలో వరదనిరోధక పథకానికు రు 182 లక్షలు కేటాయించారని, అందులో వర్తమాన సంవత్సరము రు 26 లక్షలు నిర్వాటుచేసినట్లు అక్టోబరులో వరదబీభత్సము దృష్ట్యా అదనముగా 25 లక్షలు సమకూర్చాలని ప్రణాళికా సంఘానికి ముఖ్యమంత్రి వ్రాసినట్లు మంత్రి చెప్పారు.

వరద పరిస్థితిపై జరిగిన రెండుగంటల చర్చకు సమాధానము ఇస్తూ అవసరమైతే అదనపు సిబ్బందిని వేసుకొని సమగ్రమైన అజమాయిషీ జరిపించవలసిందిగా కలెక్టర్లను కోరినట్లు ఆయన వెల్లడించారు. సమగ్రంగా అజమాయిషీ జరిగిన తరువాతనే వరదబాధితులకు ఖచ్చితముగా అందవలసిన సహాయము ఖచ్చితముగా అందనవలసి వుంటుందనే సాధ్యము గాదని అన్నారు.

"సాధారణముగా పంట రెండు ఆదాలు అంటకులోపు వున్నప్పుడు మాత్రమే రివిషన్ ఇస్తారు. అయితే ఈ సంవత్సరం నాలుగు లక్షలు, అంటకులోపు పంటకు కూడా రివిషన్ ఇవ్వాలని ప్రభుత్వము పుత్రుల్లు జారీ చేసింది" అని రెవిన్యూమంత్రి చెప్పారు.

వరదనిరోధక పథకాలను శీఘ్రంగా అమలు జరపాలని సభ్యులు చేసిన వాదములో మంత్రి ఏకీభవించారు. అయితే ధనాభావమును వారి దృష్టికితెచ్చి వరదనిరోధక కార్యక్రమాలు అంచనాలకన్నా జరుగవలసి వుంటన్నారు.

గతమాసము వరదలు, అతివృష్టి ఫలితముగా నష్టపడినవారి బాధలను తగ్గించుటకు సరైనచర్యలు తీసుకోగలదని రెవిన్యూమంత్రి హామీ ఇచ్చారు.

మంత్రి, సమాధానము ఇచ్చిన తరువాత సభ మర్నాడు ఉదయం 8—30 లకు వాయిదా పడింది.

రెండు గంటల చర్చకు సమాధానము ఇస్తూ రెవిన్యూమంత్రి వరద నష్టముగూర్చి సమగ్రంగా తెలియజేశారు.

"ఆరు జిల్లాల్లో, ముఖ్యంగా కోస్తా జిల్లాలో వరద దెబ్బతగిలింది. విశాఖపట్నం, ఏలూరు, విజయవాడ పట్టణాల్లోని పల్లపు ప్రాంతాలు కొన్నిగుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి విశాఖపట్నంజిల్లాలోని అనేక గ్రామాలుస్థానిక నదులు పొంగినందువలన, అక్టోబరు 20 నుండి కురిసిన వర్షాలవలన మునిగిపోయాయి. కలెక్టర్లనుండి వరదనుగూర్చిన సవివరంగా నివేదికలు అందాయి. పరదముంపు ప్రాంతమెంతో తెలిసిందిగాని పైర్లకు కలిగిన నష్టము తెలియలేదు. పూర్తిగా అజమాయిషీ జరిగినప్పుడుగాని తెలియదు.

అవసరమైనచోట తక్షణ సహాయం నమకూర్చుటకు కలెక్టరు చర్యలు తీసుకున్నారు. భూమిశిస్తు వసూలు వాయిదా, రిమిషనులు పన్నెరాలకు సంబంధించి ప్రతిపాదనలు కొంతమంది కలెక్టర్లనుండి అందవలసి వుంది. అందినంతవరకు ప్రభుత్వమువారి పరిశీలనలో వున్నాయి. తక్కావీ అప్పులు, ఎరువులు, విత్తనాలకు ప్రత్యేక అప్పులు అవసరములోవున్న రైతులకు మంజూరు చేయుటకు చర్యలు తీసుకుంటున్నారు. బావులు, రోడ్లు, మైనరు ఇరిగేషన్ పనులు మంజూరుచేసే విషయం ఆయాశాఖల పరిశీలనలో వున్నాయి. వరదలకు గురియయ్యే ప్రాంతాలలో శాశ్వతరక్షణకు తీసుకోవలసిన చర్యలుగూడా ఆలోచనలో వున్నాయి" అన్నారు.

సమయస్ఫూర్తిగా వ్యవహరించి ప్రాణనష్టములేకుండా మానవిందుకు స్థానిక ఉద్యోగులను, అధికారులను మంత్రి అభినందించారు.

జిల్లాలవారీగా నివేదికలిస్తూ మంత్రి ఇలా చెప్పారు: "విశాఖజిల్లాలో 31,988 యకరాలలో వరదలు అతివృష్టి ఫలితముగా పైర్లు నష్టమయ్యాయి. నష్టము రు 45 లక్షలవరకు వుండవచ్చని అంచనా. 224 గ్రామాలలో 22,706 యకరాలలోని పైరు మునిగిపోయింది. 335 యకరాలు దిబ్బపేసుకొని పోయాయి. 123 మేజరు ఇరిగేషన్, 920 మైనరు ఇరిగేషన్ పనులు, వరద కట్టలు, 987 ఇళ్లు దెబ్బతిన్నాయి.

తూర్పుగోదావరిలో 105 గ్రామాలు దెబ్బతిన్నాయి. 67,548 యకరాలు మునిగిపోయాయి 1600 ఇళ్లు, 28 పి. డబ్ల్యు. డి. మార్గాలు, 66 మైనరు ఇరిగేషన్ పనులు 27 రోడ్లు దెబ్బతిన్నాయి.

కృష్ణా, గుంటూరుజిల్లాలో విస్తృతముగా పైర్లు మునిగిపోయాయి."

చర్చలో 22 మంది సభ్యులు పాల్గొన్నారు.

దక్షిణ రైల్వే - టెండరు నోటీసు

No. ENC/CN/7 of 23/11/1963

ఇంజినీర్-ఇన్-చీఫ్ (కన్‌స్ట్రక్షన్), దక్షిణ రైల్వే, పుచ్చివారు యీ దిగువ తెలిపిన పనులకు, వానికెదురుగా తెలిపిన తేదీలలో మధ్యాహ్నం 1 గంటవరకు అందుబాటులో సీలు వేసిన టెండర్లను దాఖలు చేయ గోరుచున్నారు.

పోస్టులు మరియు గుంతకల్లు మధ్య పేరుగా ఒక బ్రాడ్ గేజ్‌లైను వేయు పనికి :

(1) గుంతకల్లు ఆక్సిలరీ యార్డు సందున్ను, బంటన్ హాల్, బ్రైవన్ హాల్, సీరపూర్, భాగరి స్టేషనులందున్ను బిల్డింగ్ సామగ్రి సమ్మయి చేయుట. పని సుమారు విలువ : రు. 24,378/- బయానా సొమ్ము : రు. 610/-
టెండరు ఫారము జారీకి ఆఖరు తేది : 11-12-1963
బయానా సొమ్ము డిపాజిట్టుకు ఆఖరు తేది : 11-12-1963
టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేది : 12-12-1963
టెండర్లు తెరచు తేది : 12-12-1963

గుంతకల్లు ఆక్సిలరీ యార్డు సందున్ను, బంటన్ హాల్, బ్రైవన్ హాల్, సీరపూర్, భాగరి స్టేషనులందున్ను కొయ్యనని సరఫరా చేయుట. పని సుమారు విలువ. రు. 64,968/- బయానా సొమ్ము : రు. 1,648/-
టెండరు ఫారము జారీకి ఆఖరు తేది : 16-12-1963
బయానా సొమ్ము డిపాజిట్టుకు ఆఖరు తేది : 16-12-1963
టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేది : 17-12-1963
టెండర్లు తెరచు తేది : 17-12-1963

పై తెలిపిన తేదీలలో మ॥ 3 గంటలలోగా చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కు టౌను, మద్రాసు-3 కి గాని లేక డివిజనల్ పేమాస్టర్, దక్షిణ రైల్వే, హుబ్లీవారికి గాని టెండర్లు సొమ్ము ముందుగా చెల్లించి పొందిన రశీదును టెండరుకు జతపర్చి పంపవలెను.

టెండరు ఫారములు, యితర వివరములు కావలసినవారు, టెండరు ఫారము ఖరీదు క్రింద ఒక్కొక్క సెట్టుకు రు. 10/- వంతున చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు-3 కు లేక, డివిజనల్ పేమాస్టర్, హుబ్లి లేక దక్షిణ రైల్వేమీది యే రైల్వే స్టేషన్ మాస్టరుకుగాని చెల్లించి పొందిన రశీదు దాఖలుపర్చి ఇంజినీర్-ఇన్-చీఫ్ (కన్‌స్ట్రక్షన్) వారి ఆఫీసునుండి మధ్యాహ్నము 12 గంటలదాకా ముందుగా పొందవచ్చును. (ఇది ఇతరులకు మార్చకూడదు) ఇంజినీర్-ఇన్-చీఫ్, కన్‌స్ట్రక్షన్‌వారి ఆఫీసులో సరాసరిగా కు టెండరు ఫారము ఖరీదు క్రింద యేవిధమైన వెల్లింపులు అంగీకరింపబడవు.

హుబ్లి, 23-11-63 } ఇంజినీర్-ఇన్-చీఫ్-(కన్‌స్ట్రక్షన్), దక్షిణ రైల్వే.

తూర్పు, ఆగ్నేయ రైల్వేలు

సీజన్ టిక్కెట్లు జారీకి, తిరుగా యిచ్చునప్పుడు అనుసరించబోవు కొత్త పద్ధతి

సీజన్ టిక్కెట్లు పొందియుండువారు, కొత్తగా సీజన్ టిక్కెట్లు కొనదలచిన వారు, వారు తమ టిక్కెట్ల కాలపరి పొడిగించబోవునప్పుడు, లేక కొత్త టిక్కెట్లు కొనదలచినప్పుడు, 1963 డిసెంబర్ 1-వ తేదీనుండి ప్రవేశపెట్టబోవు ఈ కొత్తపద్ధతిని గమనించుకొనవలసినదిగా తూర్పు, ఆగ్నేయ రైల్వేవారు కోరుచున్నారు.

ఈ కొత్త విధానమునకు చెందిన కొన్ని ముఖ్యమైన మార్పులు యీ క్రింద పొందుపరచి యున్నవి. వానిని శ్రద్ధగా చదువుకొని వానివలన కలుగు లాభములను ప్రజలు పొంది, మరింత సహకరించవలసినదిగా పై రైల్వేలు ప్రజలను కోరుచున్నారు.

(అ) ప్రస్తుతము సీజన్ టిక్కెట్లపై డిపాజిట్లు వసూలు పద్ధతి పైతేదీనుండి రద్దు పరచబడును.

(ఆ) కొత్త విధానము ప్రకారము సీజన్ టిక్కెట్లు పొందాలి యే తేదీనాటైనా జారీచేయబడి, అది మొదలు ఒకసారూరు నెలలదాకా చెల్లుబాటగునట్లు. ఉదాహరణకు, 7-12-63 తేదీన జారీచేయబడిన ఒకటో ప్రయాణపు సీజన్ టిక్కెట్లు 6-1-64/6-3-64 తేదీలదాకా అమలులో వుండగలవు. డిపాజిట్ పద్ధతి ఉత్పన్నం చేయబడుచున్నందున, సీజన్ టిక్కెట్టు కలవారికి కొత్త టిక్కెట్టు తీసికొనుటకుమధ్య ఉచితముగా పదలుచుకుండిన మూడుదినముల కాలవ్యవధి యివ్వబడుచు వుండును.

(ఇ) కొత్త సీజన్ టిక్కెట్టులకు నాలుగు అంచులలో, టిక్కెట్టు పొడవునా చిన్న చిన్న గళ్ళలో వెలలు, తేదీలు ముద్రింపబడి యుండును. టిక్కెట్టు జారీచేసేటప్పుడు, ఆ తేదీ, వెలగల గళ్ళు బుకింగు గుమాస్తాచే, పంచ్‌చేయబడును. టిక్కెట్టు ఆఖరు గడువు తేదీ సీజన్ టిక్కెట్లపైన రబ్బరుస్టాంపుద్వారా తెలియజేయబడును.

(ఈ) సీజన్ టిక్కెట్టు తలూకు డిపాజిట్టు ప్రయాణీకులకు వాపసుచేయబడును. ఈ సొమ్మును పెండారీ సీజన్ టిక్కెట్ల ప్రయాణీకులు 1-12-63 తేదీకి మించకుండాను మూడునెలల సీజన్ టిక్కెట్ల ప్రయాణీకులు 1-1-64 తేదీకి మించకుండాను వారును తీసికొనవలెను. పై విధముగా డిపాజిట్టు వాపసు తీసికొనక, యిది పరకు వలెనే మూడు దినముల ఉచితవ్యవధి తరువాత సీజన్ టిక్కెట్టు రిన్యూయల్‌కు దాఖలుచేసినచో, వారికిగల డిపాజిట్టు మొత్తములుపోను, మిగత మొత్తము వారివద్ద వసూలుపర్చుకొని, వారికి కావలసిన 1963 డిసెంబరు నెల టిక్కెట్టుగాని లేక 1964 జనవరితో ప్రారంభమగు మూడు నెలల టిక్కెట్టుగాని జారీచేయబడును.

(ఉ) తేదీ 1-12-63 నుండి ప్రస్తుతము రైలు మరియు ట్రామ్‌వేస్‌కుకలిపి ఒకటిగా జారీచేయబడుచున్న సీజన్ టిక్కెట్లపద్ధతి రద్దుచేయబడును.

(ఎఫ్) నెండర్లు, నెండర్ల నౌకర్లకు యివ్వబడే సీజన్ టిక్కెట్ల విషయములో డిటాచబుల్ కూపనుల పద్ధతి నిలిపివేసి, తూర్పురైల్వే యందంతట, ప్రింటుచేసిన కార్డు టిక్కెట్ల పద్ధతి అమలులోనికి తీసికొనిరాబడును.

(ప్రయాణీకులు, యీ క్రింది యేర్పాట్లలో తనకు అనుకూలమైన దానిని యేదైన అనుసరించి, రైల్వే బుకింగు కౌంటర్లవద్ద వెలో యే లేదినాటైనా, యే రూములోనైనా మొక్కువమంది పనిచేయవలసిన అవసరము తగ్గించి, రైల్వేలకు సహాయపడ కోరబడుచున్నారు.

(1) నెలవారి సీజన్ టిక్కెట్లుగలిగి, 63 సంవత్సరం నెలాఖరుకు రద్దు అయిపోయే సీజన్ టిక్కెట్లు గలవారు, ఆ టిక్కెట్లమీదనే ప్రయాణము చేయుచూ, యీ క్రింద తెలిపిన ప్రకారము 7-12-63 తేదీన లేక 15-12-63 తేదీన రిన్యూయలుకొరకు నిమ్నులను లనుసరించవలసినదిగా.

నెలవారి టిక్కెట్ల విలువ	రిన్యూయల్ తేదీ
(ఎ) రు. 4/- అంతకు అల్పమైనవన్ను	15-12-63
(బి) రు. 4/-లు పైగా రు. 8/- వరకు	7-12-63

పైన తెలిపిన్నట్టు 7 వ తేదీనగాని లేక 15 వ తేదీనగాని ప్రయాణీకులు టిక్కెట్టు రిన్యూ చేసికొనవచ్చును రు. 4/- వరకు విలువగలిగియున్న టిక్కెట్టుయొక్క సెక్యూరిటీ డిపాజిట్టు మొత్తము రు. 2/-. తేదీ 1-12-63 నుండి 15-12-63వరకు ప్రయాణం చేసేందుకు ఛార్జీంద్రింద మనుష్యులు కొనబడును. రు. 8/- వరకు విలువగల టిక్కెట్టుమీద తేదీ 1-12-63 నుండి 7-12-63 వరకు ప్రయాణము చేసినందులకు రు. 2/- ఎక్కువ కట్టుకొనబడును. పై రెండు తరగతులు టిక్కెట్టుమీద రు. 2/- ఒకే మొత్తమగా జమ కట్టుకొనబడును. తేదీ 1-12-63 నుండి 7-12-63/15-12-63 వరకు గల మధ్యకాలము ఒకటిగా గణింపబడి, రెండ్లో భిన్నములకు అవకాశము లేకుండా చేయబడును.

(2) తేదీ 1-12-63 న మొదటి దఫా కొత్తగా సీజన్ టిక్కెట్టు కొనువారు, ఒక నెలకు పై నగల కాలమునకు కొనదలచినదో యీక్రిందివిధంగా సొమ్ము వసూలుచేసికోబడును:

(ఎ) ఒక నెలకు, మరుసటి నెల 7 వ తేదీలోపల ప్రయాణం :- సీజన్ టిక్కెట్టుపై వసూలు ఒక నెల మొత్తము మరియు దానిపై వ 25% అదనముగా వసూలుచేయబడును.

(బి) ఒక నెలకు, మరుసటి నెల 15 వ తేదీలోపల ప్రయాణం :- సీజన్ టిక్కెట్టుపై వసూలు ఒక నెల మొత్తము మరియు దానిపై వ 50% అదనముగా వసూలుచేయబడును.

(సి) ఒక నెలకు, మరుసటి నెల 22 వ తేదీలోపల ప్రయాణం :- సీజన్ టిక్కెట్టుపై వసూలు ఒక నెల మొత్తము మరియు దానిపై వ 75% అదనముగా వసూలుచేయబడును.

(3) సీజన్ టిక్కెట్టు అమలులోకి వచ్చు తేదీకి 2 నెలలకు ముందునుండియే జారీ చేయబడును. ఉదాహరణకు 20-5-64 తేదీనుండి అమలులోకి రాగల సీజన్ టిక్కెట్టు 18-5-64 మరియు 19-5-64 తేదీలలో తీసికొనవచ్చును. ఇదే విధముగా మూడు నెలల సీజన్ టిక్కెట్టు కూడా ముందుగానే తీసికొనవచ్చును.

సీజన్ టిక్కెట్టు జారీ విషయములో ప్రస్తుతము అమలులోనున్న యితర నిబంధనలు, షరతులు యథావిధముగానే యిక్కడికూడా అమలులో వుండగలవు.

పూర్తి వివరములు తెలిసికొనదగోరువారు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, తూర్పు రైల్వే/చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, ఆగ్నేయ రైల్వే, లేక యీ రెండు రైల్వేలమీది యే స్టేషన్ మాస్టర్‌ద్వారా గాని తెలుసుకొనవచ్చును.

పై కొత్తపద్ధతి ననుసరించి కొత్త సీజను టిక్కెట్లు కొనువారు, వెలలో మొదటి కొద్ది దినములలో ఒకే దఫా యెక్కువమంది గుమికూడి, తమకు, రైల్వేవారికి యిబ్బంది కలిగేట్లు కాకుండా, తాము సుఖముగా టిక్కెట్లు తీసికొనే యేర్పాటు చేసికొనవలసినదిగా కోరదమైనది. ఈ కొత్త పద్ధతి సాధీగా సాగిపోయేందుకు ప్రయాణీకుల సహకారమును యీ రైల్వేలు మిక్కిలిగా కోరుచున్నవి.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, తూర్పు రైల్వే. | చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, ఆగ్నేయ రైల్వే.

రాజధాని వార్తలు

శ్రీ లచ్చన్న పర్యటన

(ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 25 : ప్రస్తుతం కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పర్యటిస్తున్న ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ జి. లచ్చన్న ఎం. ఎల్. ఏ. డిశంబరు 2వ తేదీన హైదరాబాదు ఎక్స్‌ప్రెస్‌లో సామర్లకోట నుండి గుంటూరు జిల్లాలోని చీరాలను చేరుకుంటారు. డిశంబరు 2వ తేదీ సాయంత్రం ఆయన బాపట్ల తాలూకా కారంచేడు గ్రామంలో, డిశంబరు 3వ తేదీన పల్నాడు తాలూకాలోని కారంపూడిలో బహిరంగ సభల్లో ఉపన్యసిస్తారు. కారంపూడి నుండి నాగార్జునసాగర్ డాంకు వెళ్ళి ఆ రాత్రి అక్కడ విశ్రమిస్తారు. డిశంబరు 4వ తేదీన తిరిగి రాజధానికి చేరుకుంటారు.

డాక్టర్ వృత్తి చేయండి!



విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

వెనుకబడిన వర్గాల సంఘం విజ్ఞప్తి

కళాశాలల్లో, విద్యా సంస్థల్లో వెనుకబడిన వారికి స్థానాలను కేటాయించే పద్ధతిని రద్దు చేసినందుకు ఆందోళన జరుపవలసిందిగా ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల వారి సంఘం తన అనుబంధ జిల్లా సంఘాలకు విజ్ఞప్తి చేసింది.

కృష్ణాజిల్లా వెనుకబడిన వర్గాల సంఘం నవంబరు 28వ తేదీ సాయంత్రం 3 గంటలకు మచిలీపట్నంలో సమావేశ మవుతుంది. పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి సంఘాలు వరుసగా నవంబరు 30, డిశంబరు 1 న సమావేశ మవుతాయి.

కృష్ణారెడ్డి ఎన్నిక

నేడు ప్రభుత్వోద్యోగుల వినియోగ సహకార అంగళ్ళ డైరెక్టర్ల మండలి సమావేశమై శ్రీ కె. వి. కృష్ణారెడ్డిని రాజీనామా ఇచ్చిన శ్రీ వామనరావ్ అంజాట్కీ స్థానంలో అంగళ్ళ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఉపాధ్యక్షుడు శ్రీ కన్నప్ప ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

డైరెక్టర్లు పాత అధ్యక్షుని సేవలను ప్రస్తుతించారు. ఈ అంగళ్ళ కృషి, అభివృద్ధిని గురించి సమీక్షించటానికి అంగళ్ళ వివిధ వ్యాపార సంఘాల అధ్యక్షులు, కన్వీనర్ల సమావేశాన్ని ఏర్పాటు చేయటానికి వారు నిశ్చయించారు.

మందులవ్యాపార దినోత్సవం

మద్రాసు, నవంబరు 26 : జాతీయ ఔషధీకరణ వారోత్సవాల సందర్భంగా మద్రాసు కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్‌వారు నే డిక్కడ వైద్యకళాశాల భవనంలో మందుల వ్యాపార దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు వైద్యశాఖ డైరెక్టరు కుమారి డా. ఎ. బి. మాటికర్ అధ్యక్షత వహించి, మందుల వ్యాపారస్థుల ప్రయోజనార్థము పై సంఘం వారు ఏర్పాటు చేసిన 'బోధనాత్మక ఉన్నాసాపరిక్షి' ప్రారంభోత్సవం చేస్తూ, మందుల నాణ్యతే దేశానికి పేరు తెస్తుందని, గనుక మందుల ఉత్పత్తిదారులు మందుల నాణ్యత పట్ల శ్రద్ధ వహించవలసారు. మందులను విక్రయించడానికి ముందు అవి శుద్ధంగా ఉన్నవా లేదా అని జాగ్రత్తగా పరీక్షించవలసారు.

శ్రీ జి. శంకర్ మాట్లాడుతూ రోగిని చూడకుండా చికిత్సకు మందులివ్వడము మందులకు వచ్చిన వారిని తృప్తి పరచలేదన్నారు. తయారు చేయబడిన మందులను అందుకు సంబంధించిన అధికారులు పరీక్షించనిదే మార్కెటుకు విడుదల చేయకూడదని డా. కె. పి. సారథి అన్నారు. ప్రొఫెసర్ శ్రీనివాసరావన్ మాట్లాడుతూ మందుల తయారీలో మందు గుణాలను గూర్చి ప్రాథమిక దశలోనే ఉత్పత్తిదారులు అత్యంత జాగ్రత్త వహించాలన్నారు. శ్రీ విల్‌ఫ్రెడ్ పెరీరా మాట్లాడుతూ, మందుల నాణ్యత దిగజారి పోకుండా చూచేందుకు గాను అప్పుడప్పుడు మందులను పృథక్కరణాత్మకంగా పరిశీలించాలన్నారు. మందుల వ్యాపారుల ప్రయోజనార్థం ఏర్పాటు చేసిన ఉన్నాసాలను ఆయా ప్రాంతీయ భాషలలోకి అనువదింప జేసి ప్రచురించాలని శ్రీ ఆర్. గణేశన్ అన్నారు. వ్యాపారుల మధ్య హానికర మైన పోటీ పోవాలన్నారు. డా. మాటికర్ స్థానే అధ్యక్ష స్థానం మలంకరించిన (స్టేట్ (డగ్స్) అసిస్టెంట్ కంట్రోలర్) శ్రీ సి. వి. నరసింహన్ తుది వలంకులు పలికిన తరువాత శ్రీ సి. వి. వాసుదేవన్ వందన సమర్పణ చేశారు. సభ ప్రారంభంలో సంఘాధ్యక్షుడు శ్రీ సి. ఎల్. మెతా డా. మాటికర్‌కు స్వాగతం చెప్పారు.

అమెరికా కొత్త అధ్యక్షుడు లిండన్ జాన్‌సన్ వాషింగ్టన్‌లోని వైట్-హౌస్‌నుంచి అధికార హోదాలో తొలి అధికార ప్రకటన చేసినప్పుడు తీసిన ఫొటో ఇది. కీర్తిశేషుడు కెనెడి అంత్యక్రియలు జరిగిన రోజును (సోమవారం) జాతీయ సంతాపదినంగా పరిగణించాలని ఈ ప్రకటనలో ఆయన అమెరికా ప్రజానీకానికి విజ్ఞప్తిచేశారు. -యు.సి.ఐ]

క్రీడారంగం :

భారత క్రికెట్ జట్టుకు పటౌడీ నాయకత్వం

క్రికెట్ వర్గాలలో ఊహాగానం

భోపాల్, నవంబర్ 28: వచ్చే సంవత్సరారంభంలో భారత్‌లో పర్యటించగల ఇంగ్లండ్ క్రికెట్ జట్టుతో పోటీచేసే భారతజట్టుకు నాయకుడుగా పటౌడీనవాబ్ ఎన్నిక కాగలరని ప్రస్తుతపు సూచనలబట్టి తెలుస్తున్నది.

క్రికెట్ ప్రముఖులుకూడా ఆయన ఎన్నికే సంభవమంటున్నారు.

భారత క్రికెట్ కంట్రోలుబోర్డు అధ్యక్షుడు బరోడా మహారాజా ఇటీవల రోటరీక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ, పూర్వ తెగువగల యువకుణ్ణి, మన్నుంబట్టుకూడా ఉపయోగించగల యువకుణ్ణి, కెప్టెన్ కెప్టెన్‌గా ఎన్నుకోవాలన్నారు.

రంజీ ట్రాఫీ పోటీలకు ఉప్పొంగుట్టు ఇటీవలి నాయకులుగా నిలువజాలరు. హైదరాబాద్‌లో జరిగిన మైసూర్ తో పాటు క్రికెట్ టోర్నమెంటులోకూడా పటౌడీకి పేరువచ్చింది. దులీప్ ట్రాఫీ పోటీలకుకూడా ఒక జట్టుకు ఆయన నాయకత్వం వహించవచ్చు.

బోర్డ్రే, నద్కర్ణీ, జయసింహాపేర్లుకూడా కెప్టెన్ ఎన్నిక సందర్భంలో వినవస్తున్నవి. కంట్రాక్టర్ ఈసారి ఈభారం వహింపలేరను కొంటున్నారు.

రక్షణనిధికి హైదరాబాద్ విరాళం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 28 : రాష్ట్రక్రీడాసంఘం పూనికపై క్రికెట్ సంఘం క్రికెట్ మ్యాచీలను నిర్వహించి రక్షణనిధికి సేకరించిన 7000 రూపాయలను క్రీడా మండలి కోశాధికారి శ్రీ శేషకుమార్‌లాల్‌కు అందజేసింది. ఫతే మైదాన్ స్టేడియంలో జరిగిన సమావేశంలో 7000 రూపాయలకు చెక్కును అందజేశారు.

శ్రీ శేషకుమార్‌లాల్ చెక్కును స్వీకరిస్తూ రక్షణకృషికి క్రికెట్‌సంఘం చేస్తున్న సహాయాన్ని ప్రస్తుతించారు.

ఇంతకుముందు హైదరాబాద్ క్రికెట్ సంఘం రక్షణనిధికి ఒకసారి 5000 రూపాయలు, మరొకసారి 2000 రూపాయలు సమర్పించిందని శ్రీ శేషకుమార్‌లాల్ తెలియజేశారు.

ఉస్మానియా ఓటమి

అణ్ణామలై నగర్, నవంబర్ 27 : నేడిక్కడ అంతర్విశ్వవిద్యాలయ (దక్షిణమండలం) బాస్కెట్‌బాల్ టూర్నమెంటు పై నలలో బొంబాయి ఉస్మానియాను 59-38 పాయింట్లతో ఓడించింది.

విరామసమయానికి బొంబాయి 29-13 పాయింట్లతో ఆధిక్యత వహించివున్నది.

బొంబాయిజట్టులో అందరికంటె సుహమ్మద్ యూసూఫ్ అబ్దుల్లా ఎక్కువ పాయింట్లు (23) సంపాదించాడు.

ఉస్మానియా టీములో వసంత్‌కుమార్ 18 పాయింట్లు, అబ్దుల్ ఏడు పాయింట్లు, ప్రభాకర్ ఏడు పాయింట్లు సంపాదించారు.

డ్యురాండ్ ఫుట్‌బాల్

న్యూఢిల్లీ, నవంబరు 27 : నేడిక్కడ డ్యూరెండ్ ఫుట్‌బాల్ టోర్నమెంటు మొదటి రవుండ్‌లో బెంగుళూరు జట్టు మద్రాసు ఇంజినీరింగ్ గ్రూపు ఢిల్లీటీము పీ మ్యాచ్‌ను 6-0 గోలుల్లో ఓడించింది.

విరామ సమయానికి ఎస్. బి. జి. 3-0 గోలులతో ఆధిక్యత వహించివున్నారు.

తూర్పుగోదావరి బాడ్మింటన్ జట్టు రామారావు కెప్టెను

పెద్దాపురం, నవం 26: అంతరజిల్లా బాడ్మింటన్ పోటీలకు తూర్పుగోదావరిజిల్లా జట్టు ఎన్నికైనది. వాటి వివరమిది :

పురుషుల జట్టు : శ్రీయుతులు ఎన్. ఎ. రామారావు (కెప్టెన్), టి. రామమోహనరావు, కే.పి.ఎన్. సదానందరావు, ఎస్. ఎ. సత్యనారాయణ, ఆర్. శేషారావు, ఆర్. వి. అప్పారావు, పి. ఎస్. సత్యనారాయణమూర్తి (పిట్టి).

బాలుర టీము : వి. నరసింహారావు (కెప్టెన్), సుభద్రావారి, ఎస్. కృష్ణార్జునరావు, సత్యగంగ, ఎస్. నారాయణ, మణ్యం, నర్సాజీ పాషా.

రెండు జట్లకు శ్రీ ఎస్. సోమరాజు మేనేజర్.

జిల్లాజట్ల ఎన్నిక సందర్భంలో జరిగిన టోర్నమెంటులో సీనియర్ లలో భారత మోటార్స్ (రాజమండ్రి), జయశ్రీ క్లబ్‌లు (కాకినాడ), జూనియర్‌లలో వాడ్రేవుపైన్స్ (అమలాపురం), ఫ్రెండ్స్ యూనియన్ క్లబ్ (కాకినాడ) ప్రథమ ద్వితీయ స్థానాలు వహించినవి.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, నవంబరు 27: మార్చి వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి :

ప్రారంభం ధర	33.54
ముగింపు ధర	33.51

స్వర్ణకారులకు కేంద్ర సహాయం: కొన్ని మార్పులు

సర్టిఫికెట్లు మంజూరు షరతులు ఉదారంగా ఉండేట్లు మార్పు : లైసెన్సురుసుం వాపసు

న్యూఢిల్లీ, నవంబరు 27: స్వర్ణనియంత్రణ ఉత్పర్యవసితంగా దెబ్బతిన్న స్వర్ణకారుల పునరావాసానికి రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే సహాయం ఉదారంగా వుండేట్లు మార్చబడింది. స్వయంగా ఆ వృత్తిలో వుంటున్నవారికి సర్టిఫికేట్లు ఇవ్వడానికి షరతులు కూడా తేలికగానే వుండేట్లు చేశారు.

స్వర్ణకారుల కుటుంబాలనిస్తున్న చిన్న చిన్న గ్రాంటులు, వారిపిల్లల చదువుకు ఇచ్చే స్కాలర్‌షిప్, స్టయిపండు, పుస్తకాల గ్రాంటు, పరీక్షా రుసుం మొదలైనవి "రిలీఫ్" కింద పరిగణించాలని నేడు వెలువడిన ప్రకటనలో తెలుపబడింది. అట్టి సహాయాన్ని పొందుతున్న స్వర్ణకారులకు తమ వృత్తిని సాగించుకునే నిమిత్తం సర్టిఫికెట్లు ఇవ్వవచ్చు. స్వర్ణకారుల పిల్లలకు ఇదివరకే మంజూరయిన సహాయం ప్రస్తుత విద్యాసంవత్సరం ఆఖరు వరకు కొనసాగుతుంది. వచ్చేసంవత్సరంనుంచి ఈ సహాయం ఆయారాష్ట్రాలు వెనుకబడిన వర్గాలపిల్లల కుద్దేశించిన పథకాల ప్రతిపదికపై మంజూరుచేస్తారు.

అయితే క్రొత్తగా ఉద్యోగం కల్పించిగాని పరిశ్రమల చట్టాన్ననుసరించి ఋణం ఇచ్చి వుంటేగాని, లేదా భూమి కేటాయించివున్నా ఆ స్వర్ణకారునికి ఈ సర్టిఫికెట్టు ఇవ్వరు. వారు తాము పొందిన సహాయాన్ని తిరిగి ఇవ్వగలిగితే అప్పుడు అట్టులైసెన్సుల విషయంలో సర్టిఫికెట్ మంజూరుచేయవచ్చు.

అమ్మకపు పన్నుకు రిజిస్టరు కాకుండా డీలరు లైసెన్సుకు దరఖాస్తుచేసిన స్వర్ణకారులు తమ లైసెన్సును వాపసుచేస్తే వారికి కూడా సర్టిఫికెట్ ఇస్తారు. గత మూడునాలుగు వెలలుగా వ్యాపారం చేసివుండకపోయినట్లయితే అట్టివారికి లైసెన్సు రుసుంకూడా వాపసుచేస్తారు.

నేడు రాజ్యసభలో శ్రీ ఎ. బి. వాజపేయీ ప్రశ్నకు శ్రీ బి. ఆర్. భగత్ సమాధానమిస్తూ స్వర్ణకారులకు ఇవ్వబడిన సహాయం వివరాలను రాష్ట్రాలు రూపొందిస్తున్నవని అని అందుగానే కేంద్రం ఇవ్వదలచిన సహాయం గురించి పరిశీలించబడుతుందని చెప్పారు. ఒకటిన ప్రశ్నకు బదులు చెబుతూ శ్రీ టి. టి. కృష్ణమాచారి ఒయా రాష్ట్రాలలో చేర్చేరు పరిస్థితులున్నందున ఒకే విధమయిన సహాయ పథకాన్ని కేంద్రం రూపొందించడం సాధ్యం కాదన్నారు. స్వర్ణ నియంత్రణ ఉత్పర్యవసితంగా స్వర్ణకారులు ఆత్మహత్య చేసుకున్నారన్న వార్తల నిజానిజాలు తెలుసుకోవలసిందిగా అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వలేదని, గారు ఏమీ కేంద్రానికి సమాచారం ఇవ్వలేదని ఆర్థిక మంత్రి వివరించారు. ఇంకో ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ ఉత్పర్యవసితం బంగారం దొంగ రవాణా పెరిగిందో తగ్గిందో తాము లెక్కవేయలేదని దానిని అంతమొందించడమే ప్రభుత్వ అసలు ఉద్దేశమని స్పష్టం చేశారు.

ఈ ఏడాది జనవరి 10 తేదీకి ముందు తయారు చేసినన్ను 14 వన్నెల మించిన బంగారు నగలను ఎగుమతి చేసేందును అనుమతించ గలుగు ఆర్డినెన్సు ప్రకటించింది. అయితే వాటిలోని బంగారం మొత్తం విలువలో 40 శాతం మించరాదు.

ప్రభుత్వ కార్యాలయాల పికెటింగ్: డి.యం.కె. ఆలోచన

మద్రాస్, నవం 27: ద్రవిడ మున్నేట్ర కజగం సభ్యులు డిసెంబరు 2 వ తేదీన ప్రభుత్వ కార్యాలయాలను పికెటింగ్ చేయదలచారు. పికెటింగ్ వాంటూర్డ్డులోని పోస్టుమాస్టరు జనరలు కార్యాలయంవద్ద జరుగుతుంది. శ్రీ కె. ఎ. మత్యజగన్ నాయకత్వమున మొదటిబట్టు ఉదయం 10 గంటలకు పికెటింగ్ ప్రారంభిస్తుంది.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, నవంబర్ 28: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

వరంగల్ మార్కెట్	
1. నన్నబియ్యం	68/84
2. దొడ్డుబియ్యం	55/57
3. అక్కుళ్ళబియ్యం	57/67
4. నంబరు19 బియ్యం	57/60
5. గొట్టిబియ్యం	51/53
6. వెం. 24 బియ్యం	
7. ఎమ్. కె. కే. బియ్యం	
8. కుసుమ బియ్యం	
9. కె. 12 బియ్యం	
10. ఢిల్లీ బోగాలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	42/46
12. దాస్ జొన్నలు	32/37
13. పచ్చ జొన్నలు	31.50/33
14. వనుపు	155/185
15. కందులు	64/72
16. ఎర్రకందులు	57/63
17. పెసలు	45/53
18. మినుములు	56/63
19. లంకలు	
20. శనగలు	51/55
21. ఉలవులు	28/29
22. బెల్లము	58/86
23. మిర్చి	120/235
24. చింతపండు	35/75
25. ఉలి గడ్డ	23/32
26. గోధుమలు	57/65
27. ఎర్రగోధుమలు	
28. కుక్క గోధుమలు	53/55
29. కుసుమలు	45/48
30. నువ్వులు	87/107
31. ఇలాతి వలుకు చిన్నవి	62/68
32. ఇలాతి పప్పు పెద్దది	98/102
33. ఆముదాలు	58/59
34. పత్తి గింజలు	34.50/42
35. నూనె	15.75
36. పెద్ద కందిపప్పు	92/95
37. చిన్న కందిపప్పు	85/88
38. పెసరపప్పు	82/84.50
39. శనగ పప్పు	67/68
40. సీన శనగ పప్పు	61/65
41. మినపప్పు	80/83
42. లంక పప్పు	60/61
43. దనియాలు	80/90
44. ఇలాతికారు	65/68

వెండి మార్కెట్

హైదరాబాద్, నవంబర్ 28: నముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం సర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. వెండి 1కిలో గ్రాము రు. 237-00
2. వెండి 10 గ్రాములు రు. 2-40

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7 ; మ॥ 1.50 ; సా॥ 7 ; ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8 ; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

శనివారం, నవంబరు 30

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 (విజయవాడనుండి రిలే) 6-55 నూక్తి ముక్తావళి 7-15 (విజయవాడనుండి రిలే) 7-30 బృందగానం 7-45 గేయాలు 8-15 విజయవాడ వలె.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రేడియోకళాశాల 1-30 లలితసంగీతం 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 3-30 బాలానందం.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రసార సమాప్తి.

బి

(60.12 మీటర్లు)

8-00 ఎ వలె. 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥12-30 నుండి 2-00 భజనామృతం. 3-30 ఎ వలె.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-20 (గ్రామస్థుల కార్యక్రమం 7-30 (విజయవాడనుండి రిలే) 7-40 ఎ వలె 8-00

చదరంగ పోటీలు
1963-64
(S.I.T.C. స్పోర్ట్స్ క్లబ్బు (మద్రాసు)
ఆదివారం ... 1 డిసెంబర్ 63
ది సిల్ ఇండియా 1000 గేమ్స్
ది డా॥ పినుబ్బరాయుల్ మెమోరియల్ కప్
ది పిల్డ్రబాడు మెమోరియల్ కప్,
ఆదివారం ... 8 డిసెంబర్ 63
ది సిల్ ఇండియా గోల్డ్ కప్,
ది నేషనల్ హార్స్ రేసింగు
సొసైటీ ఆఫ్ ఇండియా గోల్డ్ కప్

మోటారు వాడుకదార్లు
ఎల్లప్పుడు వాడేవి
KAP AUTO-PARTS

నేటి నుండి
సెలెక్ట్ (మద్రాసు) లో
రోజూ 2-45; 6-15; 9-45 గం.కు
బాంబే టాకీస్‌వారి సంగీతమయ
మహోన్నత చిత్రం
'మహల్'
(పరిక్రొత్త ప్రింటు)
• మధుబాల
• అశోక్ కుమార్
నటించిన చిత్రం.
1-12-63 ఆదివారం ॥ 10 గం॥కు
బాటసారి (తెలుగు)

ప్రభాత్ - (మద్రాసు) లో
29-11-63 వ తేదీ శుక్రవారము నుండి
రోజూ మ॥ 2-15; సా॥ 6-15; రాత్రి 9-45 గంటలకు
అంజలీ పిక్చర్స్ 'సువర్ణ సుందరి' (తెలుగు)
నటీనటులు: * ఎ. నాగేశ్వరరావు * అంజలి * రేలంగి

సహకారసేవ అందరికీ అందజేసే ఏర్పాట్లు

సమీకృత సహకార సంఘాలబిల్లుపై శాసన సభలో ఆర్థికమంత్రి వివరణ: ద్వితీయ పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్; నవంబరు 27:

"నేను ప్రతిపాదించిన బిల్లు గ్రామీణప్రాంతములయొక్క ఆర్థికసంక్షేమ వ్యవస్థకు ఒక చక్కనిరూపము కల్పించేది. రాజకీయముగా పంచాయతీ బిల్లు ఎంత ఉపయోగకరమో అంతకంటెగూడ ఈ సహకారబిల్లు ముఖ్యమైనది. సహకారము అనేది సర్వరోగనివారిణి" అని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ ఉదయం శాసనసభలో ప్రాంతీయ సంఘమునుండి నివేదింపబడిన సహకార సంఘాల బిల్లు ద్వితీయపఠనాన్ని ప్రతిపాదిస్తూ చెప్పారు సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్ష స్థానములో వున్నారు.

ఆర్థికమంత్రి ఇలా చెప్పారు: "గత అయిదారు రోజులు సభవారు చర్చించే గ్రామాల రాజకీయ వ్యవస్థను రూపుతీర్చడానికి పంచాయతీ బిల్లుపై చర్చజేసి ఆమోదించారు. ఈ సహకార సంఘాల బిల్లు ఆర్థికవ్యవస్థను సౌష్టవముగా చేయడానికి ఉద్దేశించినది. ప్రణాళికలవల్ల గ్రామాలకు లాభము కలుగడానికి, సహకార ఉద్యమం ముందుకుపోవడానికి తోడ్పడుతుంది. అసలు ఈ సహకార చట్టము 1925 లో మద్రాస్‌లో చేశారు. తెలంగాణాలో 10-12 ఏండ్లక్రితము ఒక చట్టము చేసుకున్నారు. నాకుముందు సహకారశాఖను నిర్వహించిన మంత్రులంతా ఈ చట్టాన్ని నూతన పరిస్థితులకు అనుగుణముగా మార్పుచేయడానికి ప్రయత్నము చేస్తూవచ్చారు. మీ ముందు ఇప్పుడు నేను ప్రతిపాదించిన బిల్లు ఒక్క సహకారశాఖను సంప్రతించి చేసిందేగాదు. సహకారచట్టాన్నిగూర్చి భారతప్రభుత్వము నియమించిన ప్రవీణుల సంఘం ఒక ముసాయిదా తయారుచేశారు. మనరాష్ట్రంలో ప్రవీణులైన సలహాసంఘమువారు. ఇందులో చేయవలసిన మార్పులనుగూర్చి ఆలోచించారు. ఆపై భారత ప్రభుత్వమువారితో రాష్ట్రప్రభుత్వము వారితో రాష్ట్రప్రభుత్వమువారు ఆలోచించారు. తరువాత సమష్టి పరిశీలకసంఘంలో గూడా అనేక విషయములపై చర్చజరిగి కొన్ని సవరణలు చేశారు. ప్రాంతీయ సంఘంలో గూడా కొద్ది సవరణలు అంగీకరించడము జరిగింది. మళ్లీ కొన్ని సంస్థలు కేంద్రభూమి తనఖా బ్యాంకులంటివి, వ్యక్తుల సూచనలు తీసుకున్నాము. అన్నీ దృష్టిలో వుంచుకొని సవరణలు తెచ్చాము.

"వీలైనంత వరకు ఈచట్టము హెచ్చు ఉపయోగముగా వుండేట్టు సాధ్యమైనన్ని సవరణలు అంగీకరించాము. కేవలం ఈ వ్యవహారంలో మనము కూపస్థ మండూకమువలె ప్రవర్తించలేదు. ఒకటి, రెండేళ్ల క్రితము మహారాష్ట్ర మద్రాస్; మైసూరు రాష్ట్రాలలో జరిగిన సవరణలు చూశాము. అయితే పరిశీలక సంఘంలో ఒకటి రెండు భిన్నాభిప్రాయాలు కమ్యూనిస్టుపార్టీ, స్వతంత్ర పార్టీ సభ్యులు తెలిపిన భిన్నాభిప్రాయ ప్రకటనలు అంతకుమించి లేనివి, అవి చదివితే నాటి స్వభావము తెలుస్తుంది. అవి తప్పని నేను చెప్పలేదు. ఇది చాలా పెద్ద ముఖ్యమైనబిల్లు. ఇది జాగ్రత్తగా ఆలోచించవలసినదే. అయితే ఘర్షణ పడవలసిన అవసరాలు లేవు.

'అయితే మొత్తము పైన ఒక ఫిర్యాదు ఏమంటే రిజిస్ట్రారుకు హెచ్చు అధికారాలు ఇచ్చారనే ధోరణి సమర్థకులలో కనిపిస్తుంది. రిజిస్ట్రారు అనండి మరొకరనండి ఏదో అజమాయిషీ చేసే వ్యవస్థవుండాలి గదా? సర్వ వ్యాపకుడుగా వున్నాడనే భావము వుండొచ్చు. అది కాంగ్రెసు ప్రభుత్వము గానివ్వండి వేరే ప్రభుత్వముగానివ్వండి ఈసహకార సంఘాల అజమాయిషీకి, ఒక వ్యవస్థవుండక తప్పదుగదా. రిజిస్ట్రారు లేకపోతే మంత్రి. మంత్రికి ఈ అధికారాలు వుండటం మంచిది గాదు. సత్ప్రవర్తనలోనో మంత్రి ఏండ్రూర ముగావుంటే అంత మంచిదని వారు అంగీకరిస్తారు, వీరు అంగీకరిస్తారు. ఇందులో జరిగే పొరపాట్లను సరిదిద్దటానికి హెచ్చు అధికారాలు ఇచ్చారు గాని వేరే భావంతో తేకూడదని భావంపోవలె,

ఇక సభ్యత్వము విషయంలో సభ్యులుచెప్పినది నేను అంగీకరించాను. ఇందులో సభ్యులుగ వుండాలని కోరుకలవారికి సభ్యుడు గావడానికి అడ్డువుండరాదు. ఒకసారి ఈ సంఘాల్లోకి వచ్చినవారు మరొకరిని ప్రవేశించనివ్వరనే భావమువున్నది. ఇప్పుడు అట్టి అవకాశము వుండనవసరములేదు. మూడు మాసాలు గడువు పెట్టాము. అంతలో ఆక్షేపణలు రాకపోతే అతడు సభ్యుడై పోతాడు.

ఇక ఈ సహకార సంఘాలసేవ అందరికీ అందడములేదని మరొక లక్ష్యేణ వున్నది. సాధ్యమైనంతవరకు ఈ సేవను విస్తృతము చేసేందుకు ఈ బిల్లు ఉద్దేశించబడినది. ఎన్నికలు మొదట సహకారశాఖ ద్వారా జరిపించుకున్నాము. రాష్ట్రంలో 15-16 వేల సంస్థలు ఇవి వుంటాయి. మళ్లీ ఎన్నికలు అంటే లక్షరూపాయలు ఖర్చుచేయాలి. ఆ డబ్బు సంస్థలనుంచే తీసుకోవలె. అందువల్ల వెనుకటి పద్ధతే కొనసాగించాలని అనుకున్నాము. అన్యాయాలు జరుగకుండా నివారించడానికి రెండు పద్ధతులలో ఉత్తమమైన ఏర్పాట్లు పెట్టుకున్నాము. ఎక్కడో హైదరాబాద్ గాకుండా గ్రామమైతే జిల్లామునసబు పెద్దలైతే సబార్డినేట్ జడ్జి తీర్పు ఇవ్వడానికి అధికారము ఇచ్చాము. ప్రాంతీయసంఘము చేసిన సూచనలుగూడా అంగీకరించాము!

"ఇక పుస్తకాలు ఇవ్వడములేదు కష్టముగా వున్నది అన్నమాట. ఈ విషయంలో శిక్షకు కూడా ఏర్పాటు పెట్టుకున్నాము. ఇక సహకారసంఘాల రద్దువిషయంలో రద్దు వ్యవధి తగ్గించాము. ఈ బిల్లుకు తక్కిని స్వరూపము ఇచ్చి సంపూర్ణమైన సహకారము ఇవ్వమని కోరుతున్నాను."

పంచదార పరిస్థితి

అదనపు కోటాకోసం అభ్యర్థన

హైదరాబాద్, నవంబరు 27: వ్యవసాయమంత్రి శ్రీ ఎ. జలరాంరెడ్డి నేడు శాసనసభలో పంచదార కంట్రోలు పుత్తర్పు వచ్చిన తరువాత రాష్ట్రంలో పంచదార పరిస్థితి తెలియజేశారు.

శ్రీ మహమ్మద్ ఇస్మయిల్ (కాంగ్రెసు) ప్రశ్నకు సమాధానముఇస్తూ అ పుత్తర్పు నాటికి పర్మిట్ లనద్దవున్న పంచదార మాయమైపోయి తత్ఫలితముగా 1963 ఏప్రిల్ తిరియార్డములో ధరలు పెరిగాయని చెప్పారు.

మంత్రి ఇంకా ఇలా తెలియజేశారు: "ఏప్రిల్ 15 నుంచి మే 16 వరకు భారత ప్రభుత్వమువారు 8 వేల టన్నుల పంచదార కేటాయించారు. వెంటనే వెలవరికోటాలు నిర్ణయించబడి జిల్లాలకు పంచదార విడుదల చేయబడింది. పుత్తర్పు వెలవరకోటా సరిపోదు. అందువల్ల మరొక 2 వేల టన్నులు అదనముగా కేటాయించవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరివున్నాము."

దిగుబడి శాఖములో చెరకు పుత్పత్తిదార్లకు చెల్లింపులను జోడించేవిధానము నిజాం చక్కెర ఫ్యాక్టరీలో అమలుజరుపలేదని శ్రీ తెన్నేటి విశ్వనాథం (నేషనల్ డెమోక్రట్)కు మంత్రి తెలియజేశారు.

రాష్ట్రంలో 19 చక్కెర ఫ్యాక్టరీలు వున్నాయని ఒక్క సర్వారాయ షుగర్సుకు మాత్రము 1959-60 లో చెరకు సెప్పునుండి మినహాయించబడిందని, ఇంత వరకు చేటికి మినహాయింపు ఇవ్వలేదని మంత్రి చెప్పారు.

నిరాయుధీకరణ చర్చలకు కొన్ని నూతన మార్గాలు

రస్క్‌తో మంతనాలు జరిపినమీదట రష్యా ఉపప్రధాని మికోయాన్ వెల్లడి

వాషింగ్టన్, నవంబర్ 26: అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్‌తో నేడు తాముజరిపిన చర్చల సందర్భంలో నిరాయుధీకరణ సమస్యపై సమాలోచనలు కొనసాగించేందుకు కొన్ని మార్గాలు కానవచ్చాయని సోవియెట్ యూనియన్ ప్రథమ ఉపప్రధాని శ్రీ అనాస్టాస్ మికోయాన్ తెలియజేశారు.

శ్రీ మికోయాన్ శ్రీ రస్క్‌తో సమారు 80 నిమిషాలపాటు సమాలోచనలు జరిపారు. అమెరికాలోని సోవియెట్ రాయబారి శ్రీ అనటోలీ డ్రోబినిన్ ఆయనవెంట ఉన్నారు.

చర్చల అనంతరం శ్రీ మికోయాన్ విలేఖరులతో మాట్లాడుతూ, శ్రీ రస్క్‌తో తాము అంతర్జాతీయ వ్యవహారాలను గూర్చి, ముఖ్యంగా నిరాయుధీకరణ సమస్యలనుగూర్చి మంతనాలు జరిపామన్నారు.

ఇంతవరకు ఏ మాత్రం ముందుకు జరగని నిరాయుధీకరణ వ్యవహారాన్ని కొనసాగించే మార్గాలను కనుగొనడానికి తాము ప్రయత్నించామని శ్రీ మికోయాన్ చెప్పారు. నిరాయుధీకరణకు మార్గాలు కనుగొన్నారా? అని ప్రశ్నించగా, 'సమాలోచనలు ఎలా జరపాలో కనుగొన్నా' మన్నారు.

అయితే తామూ శ్రీరస్క్ బెర్లిన్‌సమస్యను గూర్చి గాని, అంతరిక్ష పరిశోధనలో సహకరించే సమస్యను గూర్చిగాని చర్చించలేదని ఆయన వివరించారు.

జాన్‌సన్ సందేశం: ప్రావ్దా ప్రచురణ

మాస్కో, నవంబరు 26: శాంతికోసం, అంతర్జాతీయ సంబంధాలను అభివృద్ధి పరచడం కోసం అధ్యక్షుడు శ్రీ కెనెడీ అనుసరించిన విధానాన్నే తామూ అనుసరించడానికి ప్రయత్నించగలమంటూ అమెరికా నూతన అధ్యక్షుడు శ్రీలిండన్ జాన్‌సన్ శ్రీ క్రుశ్చేవ్‌కు పంపిన సందేశాన్ని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ వార్తాపత్రిక "ప్రావ్దా" నేడు మొదటిపుటలో ప్రముఖంగా ప్రచురించింది.

అయితే లోపలిపుటలో, "దేశభక్తులమీద యుద్ధం కొనసాగుతోంది" అన్న శీర్షిక క్రింద దక్షిణవియత్నాంలో కమ్యూనిస్టు వ్యతిరేకపోరాటం కొనసాగించ దలచామంటూ శ్రీ జాన్‌సన్ చేసిన ప్రకటనను ప్రచురించింది.

ఇందుకు ఒక్కటే సమాధానమని చెబుతూ ఆ పత్రిక ఇలా వ్రాసింది: "ఒక పథకం వేసుకొని, దానిప్రకారం అధ్యక్షుణ్ణి అతినీచంగా హత్యచేసినవారే ఈపని చేశారు. అధ్యక్షుణ్ణి హత్యచేసిన నేరాన్ని అమెరికా కమ్యూనిస్టుల మీద, క్యూబాకు న్యాయం చేకూర్చాలనే సంఘం సభ్యులమీద రుద్దడానికి వీరే ఇప్పుడు ప్రయత్నిస్తున్నారు."

సోవియట్ యువజన వార్తాపత్రిక "కోమ్‌సొమోల్స్కయా ప్రావ్దా" టాస్ అందజేసిన ఒక వార్తను ప్రచురిస్తూ, అమెరికాలో ఒక్క రాజనీతివేత్తగాని, ఒక్క వార్తాపత్రికగాని, సువసిద్ధుడైన ఒక్క వ్యాఖ్యాతగాని ఆస్వాల్డ్‌కు కమ్యూనిస్టులతో సంబంధం ఉన్నదన్న పోలీసుల కథనాన్ని బలపరచటం లేదని పేర్కొన్నది.

పెట్రోలియం పంపిణీ

ప్రైవేట్ కంపెనీలకు చోటివ్వరు: మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 27: పెట్రోలియం పంపిణీ వ్యవహారంలో ప్రైవేటు కంపెనీలకు ప్రభుత్వం ప్రవేశమివ్వదలచలేదని, పెట్రోలియం, రసాయన కర్మాగారాల శాఖామంత్రి శ్రీ హుమయూన్‌కబీర్ ఇవాళ లోక్‌సభలో చెప్పారు.

శ్రీ పి. ఆర్. చక్రవర్తి అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ, నూనె అన్వేషణ విధానంలో, ముఖ్యంగా నూనె అన్వేషణ ఉత్పత్తి సంస్థల యాజమాన్యం విషయంలో ప్రభుత్వం ఎలాంటిమార్పులు చేయదలచలేదని మంత్రి శ్రీ కబీర్ చెప్పారు.

కొచ్చిన్ తైలశుద్ధి కర్మాగారం సంగతి ప్రస్తావించి, కేంద్రప్రభుత్వానికి మెజారిటీ వాటాలు ఉండేట్లు, విదేశీ వాటాదారుకు నాలుగోవంతుమాత్రమే వాటాలుండేట్లు ఒక పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటవుతుందని, ఈ కర్మాగారంలో భాగస్వామ్యం తీసుకొంటున్న విదేశీ వాటాదారు ఇందుకు కావలసిన తలిమ్మా విదేశద్రవ్యాన్ని ప్రభుత్వానికి అంగీకారయోగ్యంగా ఉండే షరతులపై ఋణం సమకూర్చదలచారని మంత్రి తెలియజేశారు. ఇలా విదేశీ భాగస్వామ్యంతో ఇలాంటి సంస్థలను ఏర్పాటుచేసేటప్పుడు ఈ పద్ధతిని దృష్టిలో ఉంచుకోవడమవుతుందని కూడా ఆయన అన్నారు.

మద్రాసులో తైలశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పే విషయంలో నిర్ణయం జరిగిందా అని శ్రీ పి. సి. బరూహా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఇప్పటికి పరిశీలించిన వివరాలను బట్టి దక్షిణాదికి రెండవ తైలశుద్ధి కర్మాగారం అవసరమని కన్పించిందని, నుకొన్నిసవరాలు పరిశీలనలో ఉన్నాయని శ్రీ కబీర్ చెప్పారు.

సౌందర్య రహస్యం
'లక్స్ నా చర్మసౌందర్యానికి దివ్యమైనది' అన్నది ఆమె

అది సౌందర్య కారి - ఆహ్లాదకరమైన లక్స్ సువాసన!
నా చర్మమును మృదువుగాను, సొగసుగాను వుంచుచున్నది...
పరిమళమైన లక్స్ వుండగా మరియొకటి నా కెందుకు! మీకు బోధను!
లక్స్ టాయ్‌లెట్ సబ్బు
సినీమా తారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన, సౌమ్యమగు సబ్బు
4 వానవెల్లి రంగులలోను, తెలుపులోను వున్నది.
LTS. 148-140 TL
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్

రెట్టింపు జాగ్రత్త పడండి



భారతదేశములో ఎక్కువ పేరుగాంచిన టంబ్లర్ తాళము కప్పులను కొనునప్పుడు "లంగరు" గుర్తును మరియు "గోద్రెజ్" పేరును చూచి కొనండి. ప్రతి తాళము కప్పు మీద యీ ముద్రలు వేయబడ్డాయి.

గోద్రెజ్ లంగర్ గుర్తు టంబ్లర్ తాళముకప్పులు
* వన్నులు అదనము
CBGT-5 TEL

దగ్గును అశ్రద్ధ చేయవద్దు
ఆధారపడదగింది
బి.ఐ. కాఫ్ సిరప్

• బాధను మాన్పుతుంది.
• గుండె నాళాల్లో కఫమును సడలిస్తుంది.
• శ్వాసను సులభపరుస్తుంది.
• ఈ మందు ఇతర వ్యాధులకు దారితీయదు.
బెంగాల్ ఇమ్యూనిటీవారి వస్తువు.
అనుమానరహితంగా సత్వర నివారిణి

పలకను దీర్ఘకాలం సంరక్షించు పెయింటు
షాలిమార్ వుడ్‌కోట్

ప్రత్యేకంగా తయారుచేయబడి వాడుటకు సిద్ధపరుపబడిన షాలిమార్ వుడ్‌కోట్ అన్నిరకముల పలక వస్తువులకు లక్షణమైన పెయింటు — ఇంటిలోపల బైటగూడ. తేమను లోనికి చొరనీయక, షాలిమార్ వుడ్‌కోట్ గట్టిగానుండి, మెరుస్తూ, దీర్ఘకాలం మన్నే తొడుగు నేర్పరుస్తుంది. దీనిలోని ఒక ప్రత్యేక వార్నిషు పదార్థంవలన మెట్ట పల్లములు రానీయక చాలాకాలం సంరక్షిస్తుంది. ఇది 26 నేర్పేరు రంగులలో దొరకుతుంది.
షాలిమార్ పెయింట్
A MEMBER OF THE COURTAULDS GROUP
SPW-1039

వల్లటి ఎక్సాస్ట్ పొగ వస్తూంటే ఆయిల్ వ్యర్థమౌతూందని అర్థము

ఫ్యూయల్ ఇంజక్షన్ పంప్ సాజిల్ సరిగ్గా లేనప్పుడు తప్పు లెక్కతో కాలిబ్రేటుచేసినప్పుడు ఆయిల్ కావలసినదానికంటె అదనంగా చేరటంవల్ల నూనె మండక ఉపయోగింపబడని నూనె ఎక్సాస్ట్‌లోంచి సల్లటి పొగగా తెలియజేయబడును.

ఫ్యూయల్ ఇంజక్షన్ పంపును నియమితకాలాలలో పరీక్ష చేయించి సరిగా కాలిబ్రేటు చేయిస్తే ఆయిల్ వ్యర్థం కాకపోవడమేగాక దానికయ్యే ఖర్చు కలిసివస్తుంది. ఈ రెండు పనులు కూడా శాస్త్రయుక్తంగా నెరవేర్చడానికి టివియస్‌లో తగిన పరికరాలు పనివారు ఉన్నారు. దీనికి తగిన పనంతా దుమ్ము చేరని ఎయిర్ కండిషన్ గదిలోనే చేయబడును.

టి. వి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ TVS సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మధురై - తిరుచి - తిరునల్వేలి - పుదుక్కోటై - శేలం - కోయంబత్తూరు - ట్రివేండ్రమ్
మద్రాసు - బెంగుళూరు - సికింద్రాబాదు (ద)
AWT TVS RC/279

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్తు సం॥ నిజ కార్తిక మార్గశీర్ష (యుగళి) శుద్ధ త్రయోదశి 1885 సం॥ నవంబరు 29 శుక్రవారం శు॥ త్రయోదశి ప. 12-58; భరణి రా. 1-3; వర్జ్యం ప. 12-24 ల 1-48 కు.

శుద్ధ చతుర్దశి నవంబరు 30 శనివారం శు॥ చతుర్దశి ప. 9-12; పూర్ణిమ తె. 5-24; కృత్తిక రా. 10-00; వర్జ్యం ప. 11-32 ల 12-56 కు

ఆంధ్రపత్రిక

ఉదయమని యొవరించిన నరవర యొప్పియము తన మనంబునకును దా నొలులకు నది సేయకునికి తిరాయణము పరమధర్మనభములకెల్ల. (మహాభారతము)

శ్రీ శోభకృత్తు సం॥ నిజ కార్తిక మార్గశీర్ష (యుగళి) శుద్ధ త్రయోదశి శుక్రవారం

పంచాయతీ బిల్లు

ఐదారురోజుల సుదీర్ఘ చర్చానంతరం శాసనసభ మొన్న పంచాయతీబిల్లును ఆమోదించడం, రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ పరిపాలనలో నవ శకానికి నాందివంటిది. ఎంతో శ్రమపడి ఇంత సమగ్రమైన బిల్లును రూపొందించి, సెలెక్ట్ కమిటీ, ప్రాంతీయసంఘాలు చేసిన మార్పులనేగాక, సభ్యుల సూచనలపై కొన్ని సవరణలు గూడా ఆమోదించినందుకు ప్రభుత్వం అభినందనీయం.

ఆంధ్ర ప్రాంతంలో అమలులో ఉన్న 1950 పంచాయతీ చట్టాన్ని, తెలంగాణా ప్రాంతంలో అమలులోఉన్న 1956 గ్రామపంచాయతీ చట్టాన్ని రద్దుచేసి, వాటిస్థానే రాష్ట్రమంతటికి వర్తించే లా తెచ్చిన సమగ్రశాసనమిది. మొత్తం 237 క్లాజులు గల ఈబిల్లులో, వెనుకటి చట్టాలలో గల లోపాలను సవరించడమే గాక గ్రామసభ, న్యాయ పంచాయతీ, మధ్యవర్తి మండలి మొదలగు పురోభివృద్ధికరమైన కొత్త ఏర్పాట్లనేకం చేర్చారు.

ఈ బిల్లులో ముఖ్యంగా చెప్పుకోదగింది రహస్య ఓటింగ్ ద్వారా పంచాయతీ సభ్యుల ఎన్నిక. ఈ ఏర్పాటువల్ల గ్రామంలో పెత్తందార్లు ఓటర్లపై అక్రమంగా తమ బలుకుబడి వినియోగించి ఒత్తిడి పెట్టడానికి, లేదా తమకు వ్యతిరేకంగా ఓటుచేసిన వారిపై పగ తీర్చుకోడానికి ఏ మాత్రం అవకాశం లేకుండా పోతుంది. ఇంతవరకూ ఈ పంచాయతీ ఎన్నికలు కత్తులకు, ఖూనీలకు దారితీస్తూ, ఈ ఎన్నికలు గ్రామాలకు ఒక పెద్ద అనర్థంగా తయారైన సంగతి తెలిసిన దే. ఈ కొత్తపద్ధతి ఎన్నికవల్ల ఆ అనర్థం పూర్తిగా కాకపోయినా చాలామటుకు తొలగిపోతున్నందుకు ప్రతి ఒక్కరూ సంతోషిస్తారు. సభ్యుల సంఖ్యనుబట్టి, పురపాలకసంఘాలలో వలెనే, వార్డులను విభజించాలన్నదికూడా సముచితమైన ఏర్పాటు.

ఈ బిల్లులో పంచాయతీల కాలపరిమితి ఐదేళ్లకు పెరిగింది; పంచాయతీ అధ్యక్షుని అధికారాలు కూడా కొంత ఎక్కువ అయినాయి. పంచాయతీ శిక్షణాశిబిరాలుగాని, లేదా పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా నాలుగాని అమలు జరిపించే విషయంలో ఎక్జిక్యూటివ్ అధికారిపై పరిపాలనా సంబంధమైన అధికారం పంచాయతీ అధ్యక్షునికి కల్పించబడింది. పంచాయతీ ఉద్యోగులను, నౌకర్లను నియమించే అధికారం కూడా ఆయనదే. ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ కూడా పంచాయతీకి లోబడి పనిచేస్తూ, పంచాయతీ తీర్మానాలను అమలుజరపాల్సి ఉంది.

ఈ బిల్లు మూలంగా గ్రామంలోగల ఓటర్లందరితోనూ కొత్తగా ఏర్పాటు కాబోయే గ్రామసభ ఏడాదికి రెండుమార్లు సమావేశమవుతూ, పంచాయతీ పరిపాలనపై ప్రత్యక్షమైన అజమాయిషీ కలిగి ఉంటుందిగనుక, అధికారదుర్వినియోగానికి, డబ్బు దుబారాకు అస్కారం ఉండదనే అనుకోవాలి. న్యాయపంచాయతీల ఏర్పాటు ఈ బిల్లులో మరొక విశేషం. మూడు గ్రామాలకు తగ్గకుండా, ఐదు గ్రామాలకు మించకుండా సమష్టిగా వాటికి ఎన్నికపద్ధతిన ఈ న్యాయపంచాయతీలు ఏర్పాటవుతాయి. సివిల్, క్రిమినల్ దావాలు విచారించే అధికారం వీటికి కల్పించబడటం చేత, గ్రామాలలో కేసులు చాలామటుకు గ్రామాలలోనే పరిష్కారమై, ధనవ్యయం, కాలహరణం లేకుండా న్యాయం సమకూరగలదని ఆశించవచ్చు.

ఇలా అనేకవిధాలుగా ఈ పంచాయతీ బిల్లు ముందరజగా కన్పిస్తున్నప్పటికీ లోపాలు లేకపోలేదు. పంచాయతీ వ్యవహారంలో ప్రభుత్వాధికారులు కల్పించుకోడానికి ఎప్పటివలె కావలసినంత అవకాశం ఉంది. పంచాయతీ అధ్యక్షుడుగాని, ఉపాధ్యక్షుడుగాని, లేదా సభ్యుడుగాని తన దృష్టిలో సక్రమంగా పనిచేయడంలేదని తోచినప్పుడు వారిని తొలగించే అధికారం కమిషనర్‌కు కల్పించబడింది. అదే విధంగా న్యాయ పంచాయతీనికూడా రద్దుచేసివేసే అధికారం ప్రభుత్వానికి ఉంది. పంచాయతీ పరిపాలన అజమాయిషీకి గ్రామసభను ఏర్పాటు చేస్తున్నారుగాని, ఆ సభ సూచనలను నిర్ణయాలను విధిగా అమలు జరపాలన్న నిబంధన లేకుండా శ్రద్ధగా పరిశీలించాలని మాత్రమే ఉన్నందున గ్రామసభ సాధికారమైన సంస్థ కాజాలదు.

పంచాయతీల భాగ్యతలు, అవి నిర్వహించాల్సిన కార్యక్రమాలు ఎక్కువ చేసినా, అందుకు తగ్గట్లు ఆదాయాధారాలు పెంచకపోవడం మరొక లోపం. బళ్ళపన్ను, ఇళ్ళపన్ను, వృత్తిపన్ను వగైరా ఎన్ని ఉన్నా, గ్రామాలలో వీటిద్వారా సమకూరే డబ్బు అంతగా ఉండదు. భూమిశిస్తుపై రూపాయికి 2 నయాపైసల సెస్సువల్ల కూడా పెద్దగా ఒరిగేదేమీ ఉండదు. గ్రామాలలో భూమిశిస్తును పంచాయతీలపరం చేయాలని చిరకాలంగా పంచాయతీ మహాసభలు చేస్తున్న ఆందోళన ఫలించలేదు. ఈ శిస్తు మొత్తాన్ని పూర్తిగా పంచాయతీలకు వదలినప్పుడుగాని అవి ఆర్థికంగా పరిపుష్టంకాలేవు. అందుకు ప్రాథమికమైన ఏర్పాటు కూడా ఈ బిల్లులో కన్పించదు.

ఎంత సమగ్రమైన బిల్లుఅని అనుకున్నా ఏవో లోపాలు ఉండకపోవు. అయితే ఏ ఆశయాలతో ఈ బిల్లును రూపొందించారో, ఆ ఆశయాలు ఫలించేలాగు కృషిచేస్తే అనుభవంలో లోపాలను సవరించుకోవచ్చు.

పాకిస్తాన్‌లో కీలక పరిశ్రమ స్థాపన

తూర్పుఐరోపా రాజ్యాలు చేయగల సహాయంపై త్వరలోనే నిర్ణయం

కరాచీ, నవంబరు 28: సాలుకు 10 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయగల ఉక్కు కర్మాగారాన్ని ఒకదాన్ని కట్టిస్తానని యుగోస్లావియా పాకిస్తాన్‌కు హామీ ఇచ్చినట్లు తెలియవస్తున్నది.

ఒక్క యుగోస్లావియాయే గాక, మరో రెండు తూర్పు ఐరోపాదేశాలు, పోలండు, చెకోస్లోవేకియాలు-గూడా పాకిస్తాన్‌లో కీలక పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వస్తున్నాయి. పాకిస్తాన్ తృతీయ ప్రణాళికలో ఈ దేశాలు భారీ ఇంజనీరింగు పరిశ్రమ, యంత్ర నిర్మాణపరిశ్రమ, భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం మొదలైనవాటిని స్థాపించగలవని తెలుస్తున్నది.

ప్రస్తుతం చేసుకున్న అవగాహనలనుబట్టి పాకిస్తాన్ రెండు పెద్ద ఉక్కుకర్మాగారాలను నిర్మించాలనుకుంటున్నది. 35 లక్షలటన్నుల ఉక్కును ఉత్పత్తిచేయగల కర్మాగారాన్ని కరాచీలోను, 25 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసే కర్మాగారాన్ని చిటగాంగ్‌లోను నెలకొల్పాలని అనుకుంటున్నది. కాని యుగోస్లావియా 10 లక్షలటన్నుల ఉక్కుఉత్పత్తిచేసే కర్మాగారంతో తృప్తిపడటం లేదని పాకిస్తాన్‌కు సూచించింది. ఈ కర్మాగారంలో పాకిస్తాన్ ఇనుమును, పాకిస్తాన్ బొగ్గును వాడేవిధాన గూడా యుగోస్లావియా నిపుణులు తెలియచెప్పారట.

తూర్పు ఐరోపాదేశాల ఈ సహాయాన్ని స్వీకరించడాన్నిగురించి పాకిస్తాన్ ఇంకా నిర్ణయంచేసుకోలేదు. త్వరలోనే ఆ నిర్ణయం జరగగలదని తెలుస్తున్నది. (నా ఫెన్)

లోక్‌సభలో భాషాసమస్య

వివిధవర్గాల నాయకులతో సభాపతి సంప్రతింపులు

న్యూఢిల్లీ, నవం 27: లోక్‌సభ సభాపతి సర్దార్ హుకుంసింగ్, సభలో భాషాసమస్యగురించి వివిధవర్గాల నాయకులతో నిన్న సంప్రతించారు.

గంటసేపు జరిగిన ఈ సమావేశంలో ప్రత్యేక రాష్ట్రాలు, సాధికార ప్రతిపాదనలు, (పరంగా షియంలో అనుసరించదగు పద్ధతులు గురించి చర్చించారట. సభా కార్యక్రమం సజావుగా జరుగుటానికి సహకరిస్తామని వివిధవర్గాలవారు హామీ ఇచ్చినట్లు తెలిసింది.

పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి సత్యనారాయణసిన్హాకూడా హాజరైనారు.

ఈ సమావేశ నిర్ణయాలపై సభాపతి ఒకటి రెండు రోజులలో సభలో ఒక ప్రకటన చేస్తారని అనుకొంటున్నారు.

మైసూరు రాష్ట్రంలో కొత్తపన్ను లుండవు

బెంగుళూరు, నవంబర్ 27: వచ్చేరెండు సంవత్సరాలలో కొత్తపన్నులు విధించడం సాధ్యపడదని మైసూరుప్రభుత్వము ప్రణాళికా సంఘానికి తెలియజేసింది.

ప్రణాళికా సంఘంవారితో చర్చలు జరిపి, ఢిల్లీనుండి వెనక్కు తిరిగివచ్చిన మైసూరు ముఖ్యమంత్రి పత్రికలవారితో మాట్లాడుతూ యిలా చెప్పారు: తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో పన్నులద్వారా మైసూరు ప్రభుత్వము రు 42 కోట్లు సేకరించాలని ప్రణాళికాసంఘం నిర్ణయించింది. కాని అన్ని రకాల పన్నులద్వారా రాష్ట్రప్రభుత్వము రు 30 కోట్లు మాత్రమే సేకరించగలదు. గనుక లక్ష్యానికి చక్కుపడిన రు 12 కోట్ల మొత్తాన్ని కేంద్రప్రభుత్వము భర్తీచేయటం మాదవలసిందని ప్రణాళికా సంఘంవారిని కోరాను.

ఆఫ్రియాకు భారత రాయబారి

న్యూఢిల్లీ, నవం 27: ప్రస్తుతం నైజీరియాలో భారత హైకమిషనర్‌గా పనిచేస్తున్న శ్రీ పరమేశ్వర్ నారాయణ్ హస్కార్‌నుఆఫ్రికాలో భారత రాయబారిగా నియమించారు.

గ్రంథ ప్రచురణకు ప్రత్యేక సంస్థ

ప్రభుత్వ బిల్లు ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 26: రష్ట్రంలోని విద్యాసంస్థల వినియోగము నిమిత్తము పాఠ్యపుస్తకాలు, సాధారణ పుస్తకాల రచన, సంకలనము, ముద్రణ, విక్రయం, వంటివ్యవహారాలను నిర్వహించేందుకు ఒక కార్పరేషన్‌ను స్థాపించే బిల్లును రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించింది.

ఈ బిల్లు ఉద్దేశ్యాలు, లక్ష్యాలలో ఇలా వుంది: "రష్ట్రంలోని పిల్లలకు పాఠ్యపుస్తకాలుగా ఉపయోగించే మంచి పుస్తకాల ముద్రణ, ప్రచురణకుగాను ప్రభుత్వము ప్రత్యేకమైన ఒక పాఠ్య గ్రంథ ముద్రణాలయమును ఏర్పాటు చేసివున్నారు. 1958 లో ఏర్పడిన ఈ ముద్రణాలయం విద్యాశాఖ ఆధీనములో వున్నది. 1958-59 నుండి 5 వ తరగతి పాఠ్య పుస్తక ప్రచురణతో పని ప్రారంభమైనది. ఇది శీఘ్రంగా అభివృద్ధి అవుతోంది. ఈ పరిస్థితులో పాఠ్య పుస్తక ముద్రణాలయమును స్వతంత్ర సంస్థకింద పుంచడము వాంఛనీయముగా భావించబడింది అందువలన పాఠ్య పుస్తకాలు, సాధారణ పుస్తకాల రచన, ముద్రణ, ప్రచురణ వగైరా పనిని కార్పరేషన్‌కు అప్పగించాలని నిశ్చయించబడింది. పుస్తకాలు అందముగా, ఆకర్షణీయముగా వుండుటయేగాక చౌకగా వుండాలని మా ఉద్దేశ్యము. ఈ లక్ష్యమును సాధించుటకు ఈబిల్లు ఉద్దేశించబడింది."

కార్పరేషన్‌కు అవసరమైన ధనమును ప్రభుత్వము వెచ్చటికప్పుడు చెల్లించే ఏర్పాటు క్లాజు 13 ద్వారా చేయబడింది. 1957-58 కు ప్రభుత్వము పాఠ్యపుస్తక ముద్రణాలయమునకు 5% వడ్డీలో రు. 10 లక్షలు పెట్టుబడి మంజూరుచేసి వున్నారు. కార్పరేషన్ ఏర్పడుటకు పూర్వము పాఠ్యపుస్తక ముద్రణాలయమునకు ఇచ్చిన మొత్తాలన్నింటిని కార్పరేషన్ చెల్లిస్తుంది. కార్పరేషన్‌కు ప్రభుత్వము ఎంత మొత్తము సమకూర్చాలో ఒప్పుడే అంచనా వేయడానికి వీల్లేదు. క్లాజు 22 క్రింద కార్పరేషన్‌కు బదిలీ చేయవలసిన ఆస్తి, అప్పులలోపల కార్పరేషన్ ఏర్పడే తేదీనాటికి లెక్కకడతారు.

ఇదిగాక ప్రభుత్వము సహాయ సంస్థలు దానముగా ఇచ్చే వస్తువుల అక్రమ సంగ్రహణను నిరోధించే బిల్లును, నమిత వైద్యము చేసేవారి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన బిల్లునుకూడా ప్రచురించారు. ఈ చివరి బిల్లు ద్వారా ఆంధ్ర ప్రాంతములో అమల్లో వున్న 1916 సంవత్సరపు ఇండియన్ మెడికల్ డిగ్రీల చట్టమును తెలంగాణాకు విస్తరింప జేయవలసారు.

పూంచ్ ప్రమాదం

విచారణ సమాప్తి: త్వరలో నివేదిక

జమ్మూ, నవంబరు 27: పూంచ్ వద్ద జరిగిన హెలికాప్టర్ ప్రమాదాన్నిగూర్చి ఏర్పాటు చేయబడిన విచారణ న్యాయస్థానం తన విచారణను పూర్తిచేసింది. త్వరలోనే వారి నివేదిక రక్షణశాఖకు సమర్పించబడుతుంది.

ఆర్థిక మహాసభ

లాహోర్, నవంబర్ 26: ఆసియా-ఆఫ్రికా మహాసభ వచ్చేమే 5-న కరాచీలో ప్రారంభం కానున్నది. అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ప్రారంభోపన్యాసం చేస్తారు.

భారతదేశమూ, చైనాకూడా ఈ మహాసభలో పాల్గొనబోతున్నాయి. చైనా పతినిధివర్గం, 9 మంది, రేపే రానున్నారు.

ఈ మహాసభ క్రిందటిసారి 1961 లో ఢిల్లీలో జరిగింది. అంతకుముందు 1957 రోమా, 1959 లోనూ కైరోలో జరిగింది.

కెనెడీదృష్టిలో... —భారత్, చైనాలు

ప్రపంచంలో జరుగుతున్న వివిధ పోరాటాలను గూర్చి వార్తాపత్రికలు ప్రముఖమైన శీర్షికల క్రింద వార్తలు ప్రచురిస్తూ ఉండవచ్చు. అయితే ఈనాడు యావత్తు ఆసియా ఖండం దృష్టిని ఆకర్షిస్తున్నది భారత—చైనా దేశాల యుద్ధం. కనుకనే మన దేశంలో ప్రస్తుత ప్రభుత్వ దృష్టిని, ఈమూరు వచ్చే ప్రభుత్వదృష్టిని ఆకర్షించ తగింది ఇంతకంటే మరొకటి లేదు. భారత—చైనా దేశాల మధ్య నిజమైన యుద్ధం నివాదగ్రస్తమైన సరిహద్దు ప్రాంతాలలోకి ఇటీవల చైనా సైనిక దళాలు వచ్చినప్పుడు జరిగిన పోరాటం కాదు. టిబెట్‌ను స్వయం నాశనం చేసినందుకు చైనామీద జరిగిన వాగ్యుద్ధం అసలే కాదు. భారత—చైనా దేశాల నిజమైన పోరాటం వీటంత తీవ్రమైనదే అయినప్పటికీ అంత స్పష్టంగా కానవచ్చేది కాదు. పత్రికలు అట్టే ప్రాముఖ్యం ఇవ్వకపోయినా దూరదృష్టితో చూస్తే ఇది చాలా ముఖ్యమైనదిగా కనిపిస్తుంది.

ప్రాచ్య జగత్తులో ఆర్థిక, రాజకీయ

> ఆసియా ఖండంలో ఈనాడు రెండు అగ్రరాజ్యాల మధ్య—భారత-చైనా దేశాలు-తీవ్రమైన "పోరాటం" సాగుతోంది. ఆ పోరాటం స్వరూప స్వభావాలు ఏమిటో, దాని ఫలితంమీద ఆసియా ఖండం భవిష్యత్తు, అమెరికా భద్రత ఎలా ఆధారపడివున్నాయో కీ. శ. కెనెడి 1959 నవంబరు 1 న తేదీన సెనెటరుగాఉన్నప్పుడు కాలిఫోర్నియాలో చేసిన ఈ ఉపన్యాసంలో వివరించారు. ఈ సందర్భంలో అమెరికా కర్తవ్యమేమిటో కూడా ఆయన సూచించారు. —సం)

నాయకత్వం కోసం, అఖిల ఆసియా ప్రజల గౌరవాభిమానాల కోసం, ఎవరి జీవన విధానం మేలైనదో నిరూపించుకొనటం కోసం ఈనాడు భారత—చైనా దేశాల మధ్య కొనసాగుతున్న "పోరాటమే" నిజమైన పోరాటం.

ఈనస్న రాజ్యాలను, వెనుకబడిన రాజ్యాలను ఈ రెండు దేశాలు బలవత్తరమైన అయస్కాంత శక్తితో ఆకర్షిస్తూ ఉండటమే ఇందుకు కారణం. ఆర్థిక స్వతంత్రత నుంచి ఆర్థికాభివృద్ధికి మార్గం చూపగలిగినవి ఈ రెండు దేశాలే. భారతదేశం మానవుని విశిష్టతకు, వ్యక్తి స్వాతంత్ర్యానికి అనుగుణమైన మార్గం అనుసరిస్తోంది. కమ్యూనిస్టు చైనా, కట్టుదిట్టమైన నిర్బంధాలతో, మానవ హక్కులను నిర్దాక్షిణ్యంగా నిరాకరించే మార్గానికి ప్రాతినిధ్యం వహిస్తోంది.

ఈ పోటీ ఫలితం మీదనే అఖిల ఆసియా భవిష్యత్తు—కమ్యూనిస్టు, స్వతంత్ర రాజ్యాల బలాబలాల తారతమ్యం—చాలవరకు ఆధారపడి ఉంటుంది. దీని ప్రభావం తప్పనిసరిగా మన దేశం భద్రతమీద ఉనికిమీద కూడా ఉండి తీరుతుంది. భారతదేశం జనాభా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా ఖండాల సమష్టి జనాభా కంటే కూడా పెద్దది. చైనాలో సమంగా పోటీకి నిల్చి తన మార్గం నియంతృత్వం కంటే ఉత్తమమైనదని భారతదేశం నిరూపించుకుంటే తప్ప, ఆదేశం జనాభా సమస్యను అధిగమించేందుకు ఆర్థిక స్వతంత్రత నుంచి ఆర్థికాభివృద్ధిని సాధిస్తే తప్ప, యావత్తు స్వేచ్ఛా ప్రపంచం తీవ్రమైన పరాజయం పొందక తప్పదు. అప్పుడు భారతదేశంలోనే విప్లవాగ్ని ప్రబలుతుంది. రాజకీయంగా అస్థిరత్వం ఏర్పడుతుంది. ఆసియాలో కమ్యూనిస్టు చైనాకు ప్రత్యర్థిగా దాని పాత్ర అంతమవుతుంది. రక్తం చిందించకుండానే కమ్యూనిజానికి మహత్తరమైన విజయం సమకూరుతుంది.

అయితే ఈ పోటీ ఎలా పరిణమిస్తుందో మనకు అవగతం అయిందా అన్నదే ప్రశ్న. గత పదిన్నరేళ్లు చైనా, భారతదేశం కంటే అధికంగా ఆర్థికాభివృద్ధి సాధించి పరుగు పరుగులు పెడుతున్నట్లు ఉన్నది. విషయంలో ఇప్పుడు పరిస్థితులు ఉన్న చైనా ఇప్పుడు గణనీయమైన అధికత సాధించింది. పరిశ్రమలు, విద్య, ఆరోగ్యానికి నిర్వాసితుల పునరావాసంలో కూడా చైనా నెమ్మదిగా తంబిత్రా ఇప్పుడు పురోగమిస్తుంది.

ఏదో ఒక పోరాటం సమాప్తమైందని కాదు. విజయసాధనకు భారతదేశంలో ఇంకా గొప్ప అవకాశాలు ఉన్నాయి. ఫుష్కలమైన సంపద ఉన్నది. కాని, ఇప్పుడు ఆ అవకాశాలను జారవిడుచుకుంటే, మళ్లీ అవి రాకపోవచ్చు.

మనం తాత్కాలికంగా పెద్ద పెట్టున సహాయం చేసినంతమాత్రంచేత సరిపోదు. కమ్యూనిస్టు చైనా సవాలును భారతదేశం ఎదుర్కొనగలిగేందుకు మిగతా పాశ్చాత్య రాజ్యాలలో కనీసం మనం దీర్ఘకాలిక కార్యక్రమంలో పాల్గొనవలసి ఉంటుంది. ఈ కార్యక్రమం (కింద దీర్ఘకాలిక ఋణాలు, సాంకేతిక, న్యాయసాయ సంబంధమైన సహాయము లభించవలెయ్యాలి. ఇందుకు అభివృద్ధి ఋణ సహాయనిధి చక్కని సాధనం కావచ్చు. సెనేటరు కూపర్ (కెంటుకీ) నేను, శ్రీ వెస్టర్ బర్డ్ ప్రజా ప్రతినిధుల సభలో ప్రతిపాదించిన తీర్మానం పెక్కు పాశ్చాత్య రాజ్యాల సమిష్టి కృషికి ప్రాతిపదిక కావచ్చు. ఇలాంటి పదవ్యాత, దీర్ఘకాలిక సహాయంవల్ల ఎంతైనా ప్రయోజనం ఉంటుంది.

అయితే కేవలం ధనం సమకూర్చి ప్రయోజనం లేదు. అది ఎంత ప్రభావపైందో మన వైఖరి, మన పరిజ్ఞానం కూడా అంత ముఖ్యమైనవే. ఎందుచేతనంటే ఈ కృషికి మనం పోరాటం భావంతో, లేదా పోరాటం కారణాలతో, లేదా పోరాటం మార్గంలో పూనుకున్నట్లయితే, అప్పుడు ఈ ఆర్థిక వర్యయాన్ని వృథా కావచ్చు.

కమ్యూనిస్టు చైనాతో జరుగుతున్న ఈ పందెంలో భారతదేశం గెలుపొందాలని మనం వాంఛిస్తున్నాం. స్వేచ్ఛాస్వాతంత్ర్యాలతో పురోగమించే ఆసియా ఖండానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో అభివృద్ధి చెందుతున్న భారతదేశం నాయకత్వం వహించాలని కోరుతున్నాం. కాని, మన లక్ష్యం కేవలం స్వార్థపూరితమైనదిగాను, కమ్యూనిస్టు వ్యతిరేకమైనదిగాను, ప్రచ్ఛన్న యుద్ధంలో భాగంగాను కనిపిస్తే—మన ఉద్దేశ్యాలు కేవలం రాజకీయమైనవనిగా భారతీయులకు అనిపిస్తే—మనం కమ్యూనిస్టుల, తటస్థ వాదుల ప్రచారానికి లొంగిపోవలసి వస్తుంది. నిదేశాలలో అమెరికా ప్రతిష్ఠ మంటకలసిపోతుంది. మన బాధ్యతవల్ల మానసికంగా కలుగజేయదలచిన ప్రభావం దెబ్బతినిపోతుంది.

అందువల్ల ఆదిలో ఏ ఉదార భావంతో నైతే వలసస్వాతంత్ర్య ప్రణాళిక రూపొందించటం జరిగిందో మళ్లీ ఆ భావాన్నే మనం పెట్టుకోవాలి. దారిద్ర్య నిర్మూలనతో ఆసక్తి ప్రకటించి, నైతిక బాధ్యతను నిర్వహించాలి. కమ్యూనిజం ఉన్నా, లేకపోయినా, మనం ఇతరులతో సంబంధం లేకుండా ఒక ద్వీపంలో ఉన్నట్లు మన జాలమని గ్రహించాలి. ప్రపంచానికి ఆ విషయమే తెలియజెయ్యాలి.

జాతీయ పారిశ్రామిక అభివృద్ధిసంస్థపై నిఘా

కొత్త అప్పులు మంజూరు చేయరాదని కేంద్రప్రభుత్వం ఆదేశం

న్యూఢిల్లీ, నవంబరు 29: జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థఇంకా ఋణాలనుకోరుతూ వచ్చే కొత్త దరఖాస్తులను ఆమోదించరాదని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సంస్థ తాలూకు 1962-63 నివేదిక రాజ్యసభకు సమర్పింపబడింది.

భవిష్యత్తులో సూలు వస్త్రాలు, జనుము, యంత్రపరికరాల పరిశ్రమల వద్దనుండి వచ్చే దరఖాస్తులను పరిశ్రమికి పెట్టుబడిసంస్థ పరిశీలిస్తుంది. పారిశ్రామిక పెట్టుబడి సంస్థ పెట్టుబడి పెడుతున్న పరిశ్రమల వివరాలు-ప్రాధాన్యతలను బట్టి, వస్తువులు, ఎక్కడ కేటాయించరాదు ఋణం యివ్వబడుతుంది.

జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ ప్రాథమిక చర్యలను మాత్రమే మేటీనుకున్న అప్పు దరఖాస్తులనుగూర్చిన ముందుకు కార్యక్రమాన్నిగూడా అపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బాగా పురోగమించిన దశలో ఉన్న దరఖాస్తుల విషయంలో డైరెక్టర్ల మండలి ఋణాలను మంజూరు చేయవచ్చు.

సంస్థ ప్రస్తుతం యిచ్చిన ఋణాలను రాబట్టుకోవటం, ఇస్తామని వప్పుకున్న ఋణాలను యివ్వటం—ఈ పనులు మామూలుగా కొనసాగుతాయి.

ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటుకు బిల్లు

రాజ్యసభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవం 27: కేంద్ర సమాచార మంత్రి శ్రీ సత్యనారాయణ్ సిన్హా నిన్నరాజ్యసభలో ప్రెస్ కౌన్సిల్ బిల్లును ప్రతిపాదించారు. ప్రెస్‌కమిషన్‌వారి ముఖ్యమైన సిఫార్సులను అమలుజరపడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది.

ఈ కౌన్సిల్ అధ్యక్షుణ్ణి భారత ప్రధాన న్యాయమూర్తి నియమిస్తారు. ఇందులో 25 గురు సభ్యులు వుంటారు. వీరిలో 13 మంది వర్కింగ్ జర్నలిస్టులు; ఈ జర్నలిస్టులలో కనీసం ఎడ్గురు, పత్రికా వ్యాపారచెయ్యాలి, యజమానులుకాని, పత్రికా సంపాదకులైనవారు. ఆర్గురు పత్రిక యజమానులకు సంబంధించినవారు వుంటారు. వీరుగాక ముగ్గురు నిష్పాక్షికులు, ముగ్గురు పార్లమెంటుసభ్యులు వుంటారు. పార్లమెంటు సభ్యులలో ఇద్దరిని లోక్‌సభనుంచి నియమిస్తారు. ఒకరిని రాజ్యసభనుంచి తీసుకుంటారు.

ఎన్నికైన పార్లమెంటులో ఈ బిల్లు చర్చకు వస్తుంది.

చైనాతో పశ్చిమ జర్మనీ వ్యాపారం

1957 నుంచీ సాగుతున్న వైనం: ఇప్పుడు ఇంకా పెరిగే సూచన

బాన్, నవంబరు 28: పశ్చిమజర్మనీ ప్రైవేటు పరిశ్రమలవారు పెకింగ్‌తో సంబంధాలు పెంచుకుంటున్నారు. ప్రభుత్వం ఈ సంబంధాలను సహిస్తున్నది.

చైనాతో గనుక లాభసాటి వ్యాపారం జరిగితే పక్షంలో, దానికి ప్రతిబంధకాలు కల్పించడం అనవసరమని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇంకో విశేషం ఏమిటంటే 1957 లోపే పశ్చిమ జర్మనీ, చైనాతో సంబంధాలు పెట్టుకున్నట్లు, అని ఇప్పటికి నిరభ్యంతరంగా కొనసాగుతున్నట్లుగూడా తెలియవస్తున్నది. అయితే ఇప్పుడు ఈ సంబంధాలను మరింత అధికం చేసుకొని, లాభాలు అర్జించాలని పశ్చిమ జర్మన్ పరిశ్రమల యజమానులు నిశ్చయించుకున్నట్లు అభిజ్ఞులు చెబుతున్నారు.

కాంటన్ మేళాలో ఈ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొనడం ఇందుకు ఉదాహరణగా పేర్కొనగలుగుతున్నది. ఈ వ్యవహారంలో పశ్చిమ జర్మనీ ప్రభుత్వం, ఇంతవరకు, ఎట్టి సహాయపడడంగానీ వ్యవహరిస్తున్నది గాని, చైనాతో ఈ పరిశ్రమలవారు చేసే వ్యాపారంలో నష్టంవస్తే, అందుకు హామీ నిలబడతానని అనడంలేదు. పైగా ఇట్లా అంటున్నారు: హాంకాంగ్‌ద్వారా ఈ వ్యాపారం జరగకూడదు. అంతేగాక చైనా సైనికశక్తిని పెంచే పరిశ్రమలకు సహాయం చెయ్యకూడదు.

పశ్చిమ రాజ్యాలలో డబ్బుపెట్టి తనకు కావలసిన సరుకులను కొనుక్కునేశక్తి చైనాకు లేదు. అందువల్ల అప్పుల పద్ధతిని ఈ పని జరగవలసి వుంది. ఇందుకు పశ్చిమ జర్మనీవారు సిద్ధంగా వున్నట్లు తెలుస్తున్నది. (నా ఫెన్)

వివియన్ బోస్ సంఘం నివేదికనుబట్టి కేసులు

ఇంకా నమోదుకాలేదని రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 27: వివియన్‌బోస్ సంఘం నివేదిక ఫలితంగా ఇంతవరకూ ఎట్టి అభియోగం నమోదుకాలేదని ప్రణాళికాశాఖ సహాయమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ఈవేళ రాజ్యసభలో శ్రీ అబ్దుల్ ఘనీకితెలియజేశారు.

ఇంకా దర్యాప్తు జరుపవలసిన అరోపణల నన్నిటినీ కేంద్ర నేరపరిశోధక విభాగం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

శ్రీ కె. సంతానం అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, విచారణసంఘానికి అర్పించిన ఏ సాక్ష్యాన్ని సాక్షులచేయించలేదని మంత్రి తెలియజేశారు. అంతేకాక మరికొంత సాక్ష్యం సేకరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని కూడా చెప్పారు.

ఈ సందర్భంలో ఆయా కంపెనీల వాటాదారుల సాక్ష్యం సేకరించడానికి ప్రభుత్వ ప్రయత్నాలు ఫలప్రదమయ్యాయా? అని శ్రీ ఎ. డి. మణి ప్రశ్నించారు. మంత్రి ఈ ప్రశ్నకు సమాధానం ఇస్తూ కేంద్ర నేర పరిశోధక విభాగం అందరి సహకారం స్వీకరించడానికి శాయశక్తులా ప్రయత్నిస్తోందన్నారు.

లేఖలు

ఉపాధ్యాయ నియోజక వర్గాలు

ఆర్యా, ప్రజాస్వామ్య పరిపాలనలో పురోగమిస్తున్న మన ప్రభుత్వం పెద్ద రాష్ట్రాలలో శాసనసభలతోపాటు శాసన మండలులు యేర్పరచినవి శాసనమండలులుకలవని అన్ని రంగాలవారికి ప్రాతినిధ్యము యిచ్చి పారితోపాటు ఉపాధ్యాయులకుకూడా ప్రాతినిధ్యము యిచ్చియున్నారు ఈ ఉపాధ్యాయ ప్రతినిధులు ఆయా రాష్ట్రాలలోని ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి సమస్యా పరిష్కారముచేసే తోటి ఉపాధ్యాయ సోదరులకు ఎంతయో మేలు చేకూర్చుచున్నారు ఉపాధ్యాయుల సమస్యలే గాకుండా విద్యాసమస్యలు ఎప్పటికప్పుడు ప

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

బి. ఎ., బి. ఎస్‌సి. ఫలితాలు

యూనివర్సిటీ, నవంబర్ 27:

1963 సెప్టెంబరులో జరిగిన క్రింది (3 ఏండ్ల డిగ్రీ కోర్సులు) పరీక్షలలో క్రిందనెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

3 ఏండ్ల డిగ్రీ కోర్సులు

పార్టు II

బి. ఏ. (స్పెషల్)

డిస్టింక్షన్ : లేదు.

ప్రథమ శ్రేణి: లేదు.

ద్వితీయశ్రేణి : లేదు.

తృతీయశ్రేణి : 3 21 421 22 663 1048 1188 1204 నుండి 06 09 10 1486 87 మరియు 99.

గ్రూప్ 'ఏ' (ప్రధాన సబ్జెక్టులలో) మినహాయింపు పొందినవారు :

హిస్టరీలో : 4 7 12 13 664 731 82 1190 91 93 మరియు 94.

ఎకనమిక్స్‌లో: 31 34 36 426 28 31 33 34 736 37 41 46 50 నుండి 53 55 74 1212 17 నుండి 19 21 22 25 1490 96 మరియు 97.

ఇంగ్లీషు : 1238 నుండి 1240.

గ్రూప్ 'బి' (అదనపు సబ్జెక్టులలో) మినహాయింపు పొందినవారు :

హిస్టరీ : 20 28 43 424 26 36 నుండి 38 40 735 నుండి 37 39 నుండి 41 60 61 1200 02 32 42 1491 నుండి 93.

పాలిటిక్స్ : 2 4 5 10 18 నుండి 20 22 నుండి 24 30 నుండి 33 39 నుండి 41 667 732 43 45 46 64 65 67 నుండి 72 78 80 81 1056 1192 93 98నుండి1200 08 12 14 నుండి 17 26 27 1488 89 91 నుండి 95.

ఎకనమిక్స్ : 11 12 14 నుండి 17 1190 91 1240 43 మరియు 45.

సైకాలజీ : 435 మరియు 437.

అకౌంట్స్, కామర్స్: 665 1049 మరియు 58.

ఇంగ్లీషు : 43 మరియు 1250.

తెలుగు : 773 మాత్రం.

హిందీ : 47 మరియు 48.

స్టాటిస్టిక్స్ : 665 మరియు 666.

అరబిక్ : 1500 మాత్రం.

బి. ఏ. (జనరల్)

డిస్టింక్షన్ : లేదు.

ప్రథమశ్రేణి : లేదు.

ద్వితీయశ్రేణి : లేదు.

తృతీయశ్రేణి :786 993 94 1063 1251.

గ్రూప్ 'ఏ' (అదనపు సబ్జెక్టులలో) మినహాయింపు పొందినవారు :

ఎకనమిక్స్ : 448 నుండి 52 789 1072 నుండి 76 80 1506 1612 14 20 మరియు 24.

హిస్టరీ : 456 672 785 88 997 1066 67 69 1509 1608 09 23 24 మరియు 1720.

పాలిటిక్స్ : 673 785 1064 65 81 84 1607 09 10 15 16 18 మరియు 1722.

మేథమెటిక్స్ : 669 1083 1503 1719 మరియు 21.

స్టాటిస్టిక్స్ : 668 మాత్రం.

ఫిజిక్స్ : 793 మరియు 796.

మ్యూజిక్ : 1723 మాత్రం.

అకౌంట్స్ : 671 మరియు 1621.

ఇంగ్లీషు : 995 మరియు 1511.

తెలుగు : 457 797 98 1510 మరియు 1623.

హిందీ : 797 మాత్రం.

ఉర్దు : 783 మాత్రం.

(బి. ఎ. పాత నిబంధనల క్రింద చదువుకొని, కొత్త నిబంధనల క్రింద పరీక్షకు కూర్చున్నవారు.)

తృతీయశ్రేణి : 1183 మాత్రం.

మెయిన్ సబ్జెక్టులలో మినహాయింపు పొందినవారు :

హిస్టరీ : 403 మరియు 1468.

ఎకనమిక్స్ :407 08 990 మరియు 1182.

అదనపు సబ్జెక్టులలో మినహాయింపు పొందినవారు :

పాలిటిక్స్ : 403 మరియు 409.

బి. ఎస్. సి. (స్పెషల్)

డిస్టింక్షన్ : లేదు.

ప్రథమశ్రేణి : 100 05 20 464 1252 94 మరియు 1530.

ద్వితీయశ్రేణి : 51 54 102 22 [illegible] 70 458 1088 1253 75 77 మరియు 95.

తృతీయశ్రేణి : 53 77 80 121 40 44 490 802 32 33 38 39 1086 87 1256 90 91 99 మరియు 1531.

గ్రూప్ 'ఏ' (మెయిన్ సబ్జెక్టుల) లో మినహాయింపు పొందినవారు :

మేథమెటిక్స్ : 62 64 66 82 89 నుండి 91 466 68 70 71 73 75 76 80 676 79 805 08 14 1261 1515 మరియు 16.

స్టాటిస్టిక్స్ : 1523 1525.

ఫిజిక్స్ : 101 07 09 12 1095 నుండి 1100 1270 1537 నుండి 39 41 మరియు 42.

కెమిస్ట్రీ : 124 27 30 54 నుండి 56 491 95 96 1279 98 1303 మరియు 04.

బాటనీ : 166 68 508 నుండి 10.

జువాలజీ : 185 నుండి 87 522 24 840 47 49 నుండి 51 మరియు 57.

జియాలజీ : 194 మాత్రం.

గ్రూప్ 'బి' (అదనపు సబ్జెక్టులలో) మినహాయింపు పొందినవారు :

మేథమెటిక్స్ :114 1108 1285 1521 37 నుండి 39 42 45 నుండి 47.

స్టాటిస్టిక్స్ : 55 56 69 75 76 79 81 84 86 88 94 460 71 85 87 88 674 75 81 మరియు 1512.

ఫిజిక్స్ : 55 నుండి 57 59 69 124 25 31 32 41 నుండి 43 46 47 52 54 55 57 60 61 65 95 96 497 నుండి 501 799 809 12 1254 55 73 74 81 82 1513 14 16 17 23 26 27 మరియు 32.

కెమిస్ట్రీ : 101 07 77 నుండి 80 82 83 89 నుండి 91 93 95 96 200 నుండి 03 512 15 నుండి 18 25 నుండి 27 812 25 27 35 47 48 59 60 64 68 69 1091 1105 1269 70 1544 45 మరియు 50.

బాటనీ : 185 88 89 522 24 నుండి 26 29 నుండి 31 840 59 62 మరియు 70.

జువాలజీ: 141 53 57 58 60 62 నుండి 64 66 నుండి 68 497 నుండి 99 502 నుండి 08 1287 98 1308 నుండి 10.

ఎకనమిక్స్ : 79 81 83 95 460 63 67 69 82 85 674 75 80 1261 64 మరియు 1521.

బి. ఎస్‌సి. (జనరల్)

డిస్టింక్షన్ : లేరు.

ద్వితీయ శ్రేణి: 1327 మాత్రం.

ప్రథమశ్రేణి : లేరు.

తృతీయశ్రేణి : 535 539 684 మరియు 1333.

అదనపు సబ్జెక్టులలో మినహాయింపు పొందినవారు :

మేథమెటిక్స్ : 541 46 47 1319 మరియు 1551.

ఫిజిక్స్ : 537 40 41 44 685 1312 16 మరియు 23.

కెమిస్ట్రీ : 537 683 85 1111 1325 మరియు 1551.

బాటనీ : 998 1001 11 12 1329 మరియు 30.

జువాలజీ : 1014 మరియు 1554.

బి. ఎడ్‌సి. (పాత నిబంధనల క్రింద చదువుకొని కొత్త నిబంధనం క్రింద పరీక్షకు కూర్చున్న అభ్యర్థులు.)

అదనపు సబ్జెక్టులలో మినహాయింపు పొందినవారు :

ఫిజిక్స్ : 1481 మాత్రం.

జువాలజీ : 418 మాత్రం.

గమనిక : 204 733 మరియు 1201 నంబర్లుగల అభ్యర్థుల పరీక్షా ఫలితాలు తరువాత ప్రకటించబడును. 828 నంబరు అభ్యర్థి ఫలితము ఆపివేయబడినది.

అధ్యక్షుడు కెనెడిని హత్యచేశాడన్న అనుమానంమీద డల్లాస్ పోలీసులు అరెస్టుచేసిన లీహార్వేఆస్వాల్డ్. పోలీసులు అతనిచేతులకు సంకెళ్లువేస్తూవుండగా తీసిన ఫొటో. [యు. పి; ఐ.]

పూంచ్ నదిపై టెలిగ్రాఫ్ తీగలను చూడలేదట

హెలికాప్టర్ ప్రమాదానికి కారణం: లోక్‌సభలో చవాన్ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 25:

పూంచ్ నదిమీదగల టెలిగ్రాఫ్ తీగలను చూసుకోనందువల్లనే గత శుక్రవారం విమానదళానికి చెందిన హెలికాప్టర్ ప్రమాదానికి గురిఅయిందనీ. అది ఆతీగలలో చిక్కుకొని 400 గజాల క్రిందవున్న నదీగర్భంలోకి కూలిపోయిందనీ రక్షణ మంత్రి వై. బి, చవాన్ ఇవ్వాళ లోక్‌సభలో తెలియజేశారు.

అయిదుగురు ఉన్నత సైనికోద్యోగుల మృతికి హేతువైన ఈ ప్రమాదం గురించి శ్రీ ఎస్. జి. రంగా మరి పదిమంది సభ్యులూ తెచ్చిన సావధాన ప్రతిపాదనను పురస్కరించుకొని శ్రీ చవాన్ ఒకప్రకటన చేశారు.

ఆ హెలికాప్టర్ ప్రయాణం కావటానికి ముందు ఆ ప్రాంతంలో గస్తీ త్రిప్పించటం కూడా జరిగిందనీ, కాని దురదృష్టం వలన ఈ తీగలను గమనించలేదనీ, అదే కొంపదీసిందనీ శ్రీ చవాన్ అన్నారు. ఒక్క విమానంలో అందరూ ప్రయాణం చేయటం విషయంలో ఉన్న నిబంధనలు వారికి జ్ఞాపకం లేకపోలేదనీ, కాని పూంచ్‌లో రెండే హెలికాప్టర్లు వుండి, అవిరెండూ తమ భిన్నశాఖలకి చెందినవి కనుక ఒకే సమయంలో వెళ్ళే పిలు లేకపోవటంవల్ల వారా విధంగా ఒక్కదాంట్లోనే వెళ్ళారనికూడా మంత్రి చెప్పారు.

ఈ ప్రమాదంగురించి దర్యాప్తు చేయటానికి నియమించబడిన సంఘం 23 న ప్రమాదం జరిగినస్థలాన్ని పరిశీలించి, 25 న ఢిల్లీ తిరిగివచ్చిందనీ వారి నివేదిక త్వరలో అందగలదనీ ఆయనచెప్పారు.

హెలికాప్టర్‌లో చెందాం బుంగనంటి (పేలుడుపదార్థాలు లేవని తేల్చుకునేందుకు, హెలికాప్టర్ బయలుదేరేముందు ప్రయాణంలో మన్నె తనఖీగాని, సాంకేతికమైన పరిశీలనగాని ఏదైనా జరిగిందా? హెలికాప్టర్ ప్రమాదకారణాలుగురించి ఇంకా దర్యాప్తు సాగుతుండగా, అన్ని విషయాలు ప్రభుత్వానికి తెలియకుండానే, ఈ ప్రమాదంలో విద్రోహచర్య ఏమీ ఉండదని ప్రధానమంత్రి ఎలా చెప్పగలిగారు? అని శ్రీ ఎస్. జి. రంగా రక్షణమంత్రిని ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ ప్రశ్నకు సమాధానరూపంగా ఇలా అన్నారు. "విచారణ జరుగుతున్నదనీ, విచారణ సంఘం ఈ విషయాలను పరిశీలిస్తుందని మాత్రమే చెప్పాను. ఇంతకూ, ప్రమాదం విద్రోహంవల్ల జరిగినట్లు దాఖలాలేదని నా ప్రకటనకు వివరణ ఇచ్చాను."

శ్రీ రంగా: అది బాధ్యతాయుతమైన ప్రకటనేనా.

శ్రీ నెహ్రూ: అది ఎటువంటిదో మీరు, ఈ సభవారు నిర్ణయించుకోవాలి.

హోం మంత్రి నందా: ఇది దర్యాప్తుకు దెబ్బ కాదా?

శ్రీ రంగా: మొదటి ప్రశ్నకు రక్షణ మంత్రి సమాధానం చెబుతూ "ప్రాథమిక దర్యాప్తునుబట్టి హెలికాప్టర్ విషయంలో మామూలు జాగ్రత్త చర్యలు తీసుకోనట్లు తేలిందని, వివరాలు తెలుసుకోవాలంటే విచారణ సంఘం నివేదిక వచ్చేవరకూ వేచి ఉండటం మంచిదని అన్నారు.

శ్రీ జి. జి. స్వెల్ (స్వ. నాగరిష్ట్రం) టెలిగ్రాఫ్ తీగలు అంతకు పూర్వంనుంచే ఉన్నాయా లేక ప్రమాదానికి కొద్దిరోజులు ముందరే వేశారా?

కొంతకాలంనుంచి ఆ తీగలు అక్కడ ఉన్నట్టు కన్పిస్తున్నది అని రక్షణ మంత్రి జవాబు చెప్పారు.

రాజ్యసభలో ప్రశ్నలు

గతవారంలో పూంచ్ సమీపాన అరుగురు సైనికాధికారుల మృతికి దారితీసిన హెలికాప్టర్ ప్రమాదం విధ్వంసకచర్య ఫలితం కాదని పార్లమెంటు కాంగ్రెసుపార్టీ సమావేశంలో ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారంటూ వెలువడిన ప్రకటన బాధ్యతాన్ని ఈ వేళ రాజ్యసభలో కొందరు సభ్యులు శంకించారు.

శ్రీ భూపేశ్‌గుప్త (కమ్యూనిస్టు) ఈ విషయం ప్రస్తావించి, హెలికాప్టర్ ప్రమాదాన్నిగూర్చి దర్యాప్తు జరగకనే ప్రధాన మంత్రి "ఈ తాత్కాలిక నిర్ణయానికి ఎలా రాగలిగారు?"అని ప్రశ్నించారు.

ఇంత తీవ్రమైన ప్రమాదం సంభవించినప్పుడు, ఇలాంటి ప్రకటన చెయ్యటంలో ప్రధాని కొంత బాధ్యతాన్ని పాటించవలసిందని ఆయన అన్నారు. "ఈ సందర్భంలో మన భావాలను" ప్రధానమంత్రికి తెలియజేసిందనీ, హెలికాప్టర్ ప్రమాదాన్ని గూర్చి సభలో ఒక ప్రకటన చేయవలసిందిగా ఆయనకు సూచించవలసిందనీ సభాధ్యక్షుణ్ణి కోరారు.

శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పేయీ (జనసంఘం) మాట్లాడుతూ, శ్రీ నెహ్రూ లాంటి ప్రకటనను పార్లమెంటు కాంగ్రెసు పార్టీ సమావేశంలో కాక, పార్లమెంటులోనే ముందుగా చేసివుండవలసిందన్నారు. లంగోకాక రక్షణమంత్రి, హెలికాప్టర్ ప్రమాదాన్ని గూర్చి సభలోచేసిన ప్రకటనలో ఈ సమాచారాన్ని చేర్చి ఉండవలసిందని కూడా అన్నారు.

హెలికాప్టర్ ప్రమాదాన్ని గూర్చి ఒక వంక విచారణ జరుగుతుండగా విధ్వంసకచర్య ప్రసక్తేలేదని ప్రధానమంత్రి ఎలా చెప్పగలిగారు? అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ ఎం.ఎస్. గురుపాదస్వామి(పి.ఎస్.పి.) ప్రసంగిస్తూ, ఒక విమానంలో ఇద్దరు సైనికాధికారులకుమించి ప్రయాణం చేయరాదన్న సంప్రదాయం లేదా నిబంధన ఇంకా అమలులోనేఉన్నదా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు.

సభాధ్యక్షుడు డా॥ జాకిర్ హుస్సేన్, సభ్యుల కోరికను ప్రభుత్వానికి తెలుపుతామని చెబుతూ, ఇంకా చర్చ జరిపేందుకు అనుమతించలేదు.

370-వ అధికరణం 'క్రమ అంతర్ధానం'

కాశ్మీర్ నుగురించి ఒకటి రెండు నెలల్లో కొత్త చర్యలు:లోక్‌సభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 27:

రాజ్యాంగంలో జమ్మూ కాశ్మీర్ కు సంబంధించగల 370-వ అధికరణం 'క్రమంగా అంతర్ధాన' మయి పోతోందనీ, వచ్చే ఒకటి రెండు నెలల్లో ఇందుకు సరికొన్ని చర్యలుతీసుకోబోతున్నారని ప్రధాన మంత్రి నెహ్రూ నేడు లోక్‌సభలో తెలిపారు.

ఈ విషయమై వచ్చిన పలు ప్రశ్నలకు ప్రత్యుత్తరంగా ప్రధాని ఇంకా ఇట్లా చెప్పారు. 370 వ అధికరణాన్ని పూర్తిగా తొలగించేవిషయమై మనమై ఏమీ చేయరాదు. ఆ రాష్ట్రప్రభుత్వమూ, ప్రజలూ పూనుకొని అదేపని చేయాలి. కాశ్మీర్ భారతదేశంలో పూర్తిగా అంతర్భాగమైపోయిందనటంలో సందేహం ఏమీ లేదు. ఆ రాష్ట్రానికి సంబంధించి కొన్ని ప్రత్యేక విషయాలు వున్నంతమాత్రాన ఐక్యతకు ఎంతమాత్రం అడ్డంరాలేదు.

అంతకుముందు దేశీయ వ్యవహారాల సహాయ మంత్రి హజార్‌నవీస్ కాశ్మీర్‌నుంచి పార్లమెంటుకు పరోక్ష ఎన్నికలు అవాంతర పరిస్థితి తొలగిపోయిన పిమ్మట జరుగుతాయన్నారు.

భారత్‌లో కాశ్మీర్ సంలీనం సందర్భంలో, ఇటీవల జరిగిన మార్పుల గురించి పాకిస్తాన్ ఆక్షేపణ తెల్పిందా అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు. కాశ్మీర్ మనదేశంలో అంతర్భాగమనీ, కనుక అది మన స్వంతవిషయమనీ, వారి సంగతిని వారు చూసుకోవలసిందనీ పాకిస్తానుకు గట్టిగా చెప్పారా అని కూడా ఆయన అడిగారు.

కాశ్మీర్ భారత్‌లో పూర్తిగా సమైక్యమైపోయిందనీ, భారత దేశంలో భూభాగమైందనీ, ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి ప్రశ్నే లేదనీ దేశీయ వ్యవహారాలమంత్రి నందా జవాబు చెప్పారు.

ప్రధానమంత్రి కలుగజేసుకొని, తమకు తమ సలహాలు కూడా పాకిస్తాన్ ఈ దేశానికి ఆశేషలు తెలియజేస్తూన్నారు వారు బాహాటంగా ఇతరులు లాక్షేపణ తెలిపారుగాని మనకు కాదని కూడా ఆయన అన్నారు.

నాగవిద్రోహులతో చైనాకు సంబంధంలేదు

న్యూఢిల్లీ, నవం 26: నాగ విద్రోహులలో చైనాకు సంబంధం లేదు. ఆ విషయాన్నిగూర్చి పరిశీలన చేయించగా తేలిన విషయం ఇది అని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ లోక్‌సభలో ఒకప్రశ్నకు సమాధానం ఇస్తూ చెప్పారు.

అధ్యక్షుడు కెనెడిని తుపాకిగుండ్లకు బలిచేసిన లీహార్వే ఆస్వాల్డును పోలీసుల సమక్షంలో రివాల్వరుతో కాల్చిన డల్లాస్ హోటలు యజమాని జాక్ రూబీ. [యు. పి. ఐ.]

మహాపురుషుడు కెనెడి; విజయలక్ష్మి జోహార్లు

సమితిలో ప్రసంగం: అమెరికా విధానాలపై స్టీవెన్సన్ హామీ

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, నవంబర్ 23:

జాన్ ఎఫ్. కెనెడీవలెనే అమెరికా అధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్సన్‌కూడా వివాదాలను సంప్రతింపుల ద్వారాను శాంతియుతమైన పద్ధతులలోనే పరిష్కరించాలనే విదేశాంగ విధానాన్ని అనుసరించగలరని నిన్న నిక్కడ ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధిసభలో అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్ విశదంచేశారు. శ్రీ కెనెడి సంస్మరణార్థం సమితి ఈసమావేశం జరిగింది.

ఇంతకుముందు వివిధదేశాల ప్రతినిధులు కెనెడికి జోహార్లు అర్పిస్తూ ప్రసంగించారు.

సమితి మాజీఅధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి చేసిన ప్రసంగాన్ని, అనంతరం అనేకమంది ప్రతినిధులు మెచ్చుకొన్నారు. ఆమె ప్రసంగం సభ్యులను కలచివేసింది. సభ్యుల అభిప్రాయాలను వైట్‌రియా ప్రతినిధి శ్రీ అడెటో ఒక్కవాక్యంలో సమీక్షించారు.

"భారత్‌నుంచి మేము ఆశించే ఉన్నాసమూ, నాయకత్వమూ ఇటువంటిదే" అని వైట్‌రియా ప్రతినిధి అన్నారు.

"మనలను ఉన్మత్తత ఆవరించినట్లు కన్పించినప్పటికీ ప్రేమ సద్భావాలే విద్వేష వైషమ్యాలను జయించవలెనని, కెనెడి మృతి వ్యర్థం కారాదని ప్రార్థిస్తూవున్నామని శ్రీమతి విజయలక్ష్మి తన ప్రసంగక్రమంలో పేర్కొన్నారు.

గాంధీజీ మృతి అనంతరం ఆయన జీవితం, సందేశాలూ భారత్ ప్రజకు, ప్రపంచ ప్రజకు ఉత్తేజకరమైనట్లుగానే కెనెడి సిద్ధాంతాలూ, ఆశయాలూ, ఆదర్శాలూ భావితరాలవారిని ఉద్దీప్తం చెయ్యగలవనికూడా భారత ప్రతినిధి వర్గం నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి అన్నారు. గాంధీజీ, కెనెడి మూడు గుండ్లపేల్పులకు బలిగినారంటూ కాలం, స్థలం చేర్చినా ఉభయులూ దౌష్ట్యాన్ని, విద్వేషాన్ని ఎదిరించినారని ఆశక్తులే నిబ్బంబించి వారిని పొట్టబెట్టుకొన్నదని అన్నారు. వారిని చంపిన వారు వారి లక్ష్యాలపై కూడా దెబ్బతీయాలని ఆశించారన్నారు. 15 సంవత్సరాల అనంతరం కూడా బాపూజీ జీవితం, సందేశం భారత ప్రజకు, ప్రపంచ ప్రజకు ఉత్తేజ ఉత్సాహాలు కలిగించినవంటూ కెనెడి సిద్ధాంతాలూ, ఆశయాలూకూడా భావితరాలవారికి ఉత్తేజపరచగలవని ఆమె వర్ణించారు.

శ్రీమతి విజయలక్ష్మి ఇంకా యిలా అన్నారు :

"కెనెడి హత్య మానవజాతిపైనే చేసిన ఘోరకృత్యం. దానివల్ల అమెరికాపైనేకాక, మొత్తం ప్రపంచంపైనే దెబ్బపడింది.

"మూడేమూడు సంవత్సరాలలో శ్రీ కెనెడి ప్రదర్శించిన ఉత్తమ ఉన్నత ఆశయాలు దృఢసంకల్పం, సహృద్భావం, మైత్రి అవి యేమి సాధించగలవో చూపినవి. ఆయన దూరదృష్టి, ఉన్నత ఆశయాలు, ఉత్తమ నిర్ణయాలు, శక్తి, మానవతదృష్టి, ఉదాత్త, సర్వజనులకు సమానత్వం, శాంతికాంక్ష ఆయనకు చరిత్రలో గౌరవస్థానం సాధించినవి."

సమితికి శ్రీ కెనెడి యిచ్చిన మద్దతును శ్రీమతి విజయలక్ష్మి మెచ్చుకొని, ఉద్రిక్తతల తొలగింపునకు ఆయన నిర్వహించిన కృషిని మెచ్చుకొన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు స్వాతంత్ర్యయొక్క, ప్రజాస్వామ్యం యొక్క సత్ఫలితాలు పొందడానికి వీలుగా వీటికి సహాయం చెయ్యడానికి శ్రీ కెనెడి ఎల్లప్పుడూ సంసిద్ధులై వున్నారంటూ లింకన్ అసంపూర్ణంగా విడిచిన కార్యభారాన్ని నిర్వర్తిస్తుండగా హత్యగావించబడినారన్నారు.

సంతకాలు సేకరణలు ప్రారంభం

డిగాల్‌తో జాన్సన్ చర్చ

వచ్చే సంవత్సరం ఆరంభంలో

వాషింగ్టన్, నవంబర్ 27: వచ్చే సంవత్సరారంభంలో అమెరికా అధ్యక్షుడు శ్రీ లిండన్‌జాన్సన్, ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్‌తోను, సర్ అలెక్‌డగ్లస్‌హోమ్‌తోను సమావేశాలు జరపనున్నారు.

సోవియట్ ప్రథమ ఉపప్రధాని శ్రీ మికోయన్ అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్‌తో విస్తృత సంభాషణలనిమిదట విశేషరంగంలో ముమ్మరపరిస్తూ నిరాయుధీకరణ సమస్యపై సంప్రతింపులకు కొన్నిమార్గాలు కనుగొన్నామన్నారు.

శ్రీ డిగాల్ నేడు (27 వతేదీ) తన కార్యక్రమాన్ని మంత్రివర్గానికి వివరం చెయ్యనున్నట్లు పారిస్‌నుంచి రాయిటర్ విలేఖరి తెల్పుతున్నారు. పీబ్రవరిలోకంటె మే లో అయన అమెరికా రావచ్చునమకొంటున్నారు.

వివేకానంద విగ్రహ ప్రతిష్ఠాపన

న్యూఢిల్లీ, నవంబర్ 27: కన్యాకుమారి వద్ద వివేకానంద గుట్టపై స్వామిజీ విగ్రహ ప్రతిష్ఠాపన విషయంలో నిర్ణయించే హక్కు, ముద్రాసు ప్రభుత్వానికి వున్నదని నేడు లోక్‌సభలో విద్యామంత్రి శ్రీ ఎస్. పి. చాగ్లా వివరం చేశారు.

వదనీ స్వీకారానంతరం శ్రీ చాగ్లా లోక్‌సభలో సమాధానాలివ్వడం ఇదే మొదటిసారి.

వివేకానంద శతవార్షికోత్సవ సంఘంవారు విగ్రహ ప్రతిష్ఠాపనకు అనుమతికోరగా మద్రాసు ప్రభుత్వం నిరాకరించడం దాని హక్కులకు అనుగుణంగా వున్నదా? అని శ్రీ పి. ఆర్. చక్రవర్తి, ఇంకా చాలమంది అడిగారు.

ఆ ప్రతిపాదన విషయమై కేంద్ర ప్రభుత్వానికూడా తెలుసునని, అనుమతి యివ్వడమూ లేదా అన్నదానిపై నిర్ణయించవలసింది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమేనని తాము జోక్యం కలుగజేసుకోరాదని శ్రీ చాగ్లా వివరం చేశారు.

పురాతత్వ వస్తుశాఖ అధ్వర్యంలో వివేకానంద గుట్టను రక్షిత చిహ్నంగా వుంచుతారా? అని శ్రీ ఎస్. ఎస్. అనే అడుగగా ఈ సూచనపై ఆలోచిస్తామని శ్రీ చాగ్లా జవాబిచ్చారు.

పరిపాలనా సంస్కరణలు

న్యూఢిల్లీ, నవంబర్ 27: పరిపాలనా సంస్కరణలకు సంబంధించిన వ్యవహారాన్ని గూర్చి తాను గట్టిగా ఆలోచిస్తున్నానని, త్వరలోనే ఈ విషయాన్నిగురించి లోక్‌సభలో ఒక ప్రకటన చేయనున్నానని దేశీయాంగ మంత్రి శ్రీ నందా ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ లోక్‌సభలో చెప్పారు.

వాషింగ్టన్, నవం 26: రష్యాకు అమెరికా మిగులు గోధుమలను ఎగుమతిచేసే ఏర్పాటుకు ప్రతిబంధకంగా సెనెట్‌లో ప్రతిపాదింపబడిన బిల్లు వీగిపోయింది. ఇది అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ ప్రభుత్వానికి లాభకరమైనదే.

ఇంతకుముందు సెనెట్ బ్యాంకింగు సంఘంలో సెనెటర్ హెలిస్‌టింగ్‌టన్ రచ్చగా ఈ బిల్లు బహిరంగ ఓటింపబడింది.

ఈ శీతాకోక చిలుక ముద్ర మాత్రమే

ROHIT MILLS LTD., AHMEDABAD (INDIA)

షర్టింగుల మీద వుండును

రోహిత్

మిల్స్ లిమిటెడ్

వారి షర్టింగులు

రోహిత్ మిల్స్ లిమిటెడ్,

పోస్టు మెహమెదాబాద్, అహమ్మదాబాద్ - 8.

రోహిత్ గ్రూప్ ఎంటర్‌ప్రైజ్

RPY-3

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఆధారంగా సోషలిస్టు రాజ్యం

—పాటిల్ కమిటీ సిఫార్సు

కలకత్తా, నవంబరు 26 :

కాంగ్రెస్ లక్ష్యనిర్వచనాన్ని మార్చవలెనని అఖిలభారత కాంగ్రెస్, సంఘం శ్రీ ఎస్. కె పాటిల్ కన్వీనరుగా, నియమించిన ఉపసంఘం సిఫార్సుచేసింది.

"భారత జాతీయ కాంగ్రెస్ లక్ష్యము, పార్లమెంటరీ ప్రజాస్వామికము ప్రాతిపదికగా, అందరికీ సమమైన అవకాశాలను ఇస్తూ, ప్రపంచ శాంతి, సంఘీభావాలను లక్ష్యముగా కలిగివుండే సోషలిస్టు రాజ్యమును శాంతియుతము, చట్టబద్ధము అయిన మార్గాలలో స్థాపించటము," అని లక్ష్యాన్ని నిర్వచించవలెనని ఈ సంఘం సూచించింది.

కాంగ్రెస్ ప్రస్తుత నిబంధనావళిలో, 'భారత జాతీయ కాంగ్రెస్ లక్ష్యము భారతదేశములో సోషలిస్టు, కోఆపరేటివ్ కామన్వెల్త్‌ను సముపలబ్ధమైన మార్గాలలో స్థాపించటము,' అని వుంది.

కాంగ్రెస్ నిబంధనావళిలో అవసరమైన సవరణలను సూచించటానికి ఏర్పడిన ఈ ఉపసంఘంలో మిగిలిన సభ్యులు: సర్వశ్రీ సి. బి. గుప్త, లాల్ బహదూర్ శాస్త్రి, అతుల్య ఘోష్, బిజూ పట్నాయక్.

ఈ ఉపసంఘం సమావేశం నేడిక్కడ జరిగింది. వీరంతా హాజరైనారు. సమావేశానంతరం శ్రీ పాటిల్ పత్రికా ప్రతినిధులకు తముచేసిన సిఫారుసులను వివరించారు. రేపు కూడా సమావేశం జరుగుతుందనీ, దానిలో ఈ సిఫార్సులన్నీ ఖరారుచేసి కాంగ్రెస్‌లో స్థిరరూపం దాలుస్తాయనీ అన్నారు.

ఉపసంఘం చేసిన మిగిలిన సిఫార్సులలో కాంగ్రెస్‌లో ఒక్కడుగున ఉండవలసింది జిల్లా కాంగ్రెస్ సంఘం దానిపైన పరుసగా జిల్లా, ప్రదేశ్, అఖిలభారత కాంగ్రెస్ సంఘాలు ఉండాలి. అవసరమనిపిస్తే ఇంకా దిగువను మండల సంఘాలవంటి వాటిని ఏర్పరచుకొనే అధికారం ప్రదేశ్ కాంగ్రెసులకు ఉంటుంది.

పరిపక్షంగా పైబడిన జనభాగాలు గోవా, మణిపూర్ మొదలైన ప్రాంతాలకు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలు ఉండరాదు.

ఇకమీదట పాలకసభ్యులు కాదగిన నానారీ పరుగున్ 18 ఏండ్లనుంచి 21 ఏండ్లకు పెంచాలి. శాసనసభ ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారినే సభ్యులుగా చేర్చుకోవాలి. కాంగ్రెస్‌లో రెండేండ్లు సభ్యులుగా వున్నవారే ప్రాథమిక సభ్యులుగా ఎంచబడాలి. వారు స్వయంగా కనీసం 50 మంది ప్రాథమిక సభ్యులను చేర్పించివుండాలి. పైగా సంస్థ నిధికి పాలకు 12 రూపాయలు సమాజచేసి ఉండాలి.

బూటకపు సభ్యత్వానికి అరికట్టేలేకుండా చేసేందుకు ఈ సూచనలు చేయబడినవి.

ఇకమీదట భాగ్యవంతులనుంచి కాక జన బాహుళ్యంనుంచి నిధులు వసూలుచేయాలి.

కాంగ్రెస్‌లో సభ్యులసంఖ్య అపారంగా పెరిగిపోయిందికాబట్టి అందరూ ఖద్దరు ధరించాలనే నిబంధన సడలింపవచ్చు. సంస్థలో పనులు ఆశించేవారూ, శాసనసభ కూ, ఇతర సంస్థలకూ కాంగ్రెస్ తరఫున ఎన్నిక కాగోరువారూ మాత్రం తప్పక ఖద్దరు ధరించాలి.

ఉక్కు, దుక్కి ఇనుము కొరత తప్పదు

సుబ్రహ్మణ్యం ప్రకటన: నాల్గవప్రణాళికలో రెండు ఉక్కు మిల్లులు

న్యూఢిల్లీ, నవంబరు27: ఉక్కు దుక్కి ఇనుము కొరత తప్పదని, ప్రజలు తగ్గకొరతను భరించాలని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు ఉక్కు సలహా సంఘంలో మాట్లాడుతూ అన్నారు. ఈకొరతను వెంటనే తీర్చడానికి పరిష్కార మార్గం ఏమీలేదని దీన్ని అనుభవించక తప్పదనిరూపా ఆయన విశదం చేశారు.

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 5 లక్షల టన్నులదాకా ఉక్కుకొరత ఏర్పడవచ్చునని, దుక్కి ఇనుము సరఫరాలో 1964 లో రష్యా నుంచి 1 లక్ష 50 వేలటన్నులు దిగుమతిచేసుకోడానికి ఏర్పాటు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

కొత్త ఉక్కు మిల్లులస్థాపనను గురించి వివరిస్తూ 15 లక్షల టన్నులచొప్పున ఉత్పత్తి చేసే రెండుమిల్లులను స్థాపించడానికి సంబంధించిన విషయంగురించి సాధ్యసంఘంతో మంతనాలు జరుగుతాయనీ, ఇది నాల్గవప్రణాళికకు సంబంధించిన విషయమని అయన చెప్పారు. నాల్గవప్రణాళిక ఉక్కు ఉత్పత్తి 180 లక్షల టన్నులుగా వుండ వలసినదని ఈ సంఘం ఆమోదించిందన్నారు.

నాల్గవ ప్రణాళిక రచనలో ప్రభుత్వానికి సహాయం చెయ్యడానికి ఈ సంఘం ఏర్పాటు చేయబడింది. నాల్గవ ప్రణాళికలో రెండు కొత్త ఉక్కుమిల్లులను నెలకొల్పడం జరుగుతుందని ఈ సంఘం అంటున్నది. బైలాడిల్లా—విశాఖపట్నం ప్రాంతంలోను, గోవా—హోస్పేట ప్రాంతంలోనూ నెలకొల్పబడనున్న ఈ కర్మాగారాలను గురించిన వివరాలను మినూట్ కంపెనీవారు తయారు చేస్తున్నారు.

రాజ్యసంఘం నిర్దేశకులగురించి మాట్లాడుతూ, ప్రభుత్వం ఆ సంఘం సిఫార్సులను గూర్చి గట్టి అలోచనచేస్తున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. ఇనుము, ఉక్కు పరిశ్రమ అభివృద్ధి చెప్పుకోతగిందిగా వున్నదని, 1963 లో మొదటి 9 నెలలలోనే 51 లక్షల టన్నుల ఇనుము ఉత్పత్తి అయిందని, 45 లక్షలటన్నుల ఉక్కు దిమ్మలు ఉత్పత్తి అయినాయని తయారు చెప్పారు. భిలాయ్ కర్మాగారం ఉత్పత్తి బాగా జరుగుతోందన్నారు. భిలాయ్‌లోను, దుర్గాపూర్‌లోను దుక్కి ఇనుము ఉత్పత్తి జరుగుతున్నదని, దీనివల్ల పొరుగు దేశాలకు ఆ సరుకు కోటాను ప్రభుత్వం కొంత పెంచగల్గిందని చెప్పారు. ప్రైవేటు రంగంలోగూడా దుక్కి ఇనుము ఉత్పత్తి ప్రమాణాన్ని పెంచడానికి నిశ్చయించవలసినదని అన్నారు.

మరెనిలూథర్ కింగ్ జర్నాల్ పైఖరి

అమెరికాలో జనరల్ సస్పెన్షన్ విపరణ

వాషింగ్టన్, నవంబరు 26: అమెరికాలో ఏ భాగంలోనైనా, మినహా సమస్త ప్రాంతాలలోనైనా ఇంటర్‌నేషనల్ "ఎక్స్‌ట్రాడిషన్ ఒప్పందం" లేదని ఇంటర్‌నేషనల్ న్యాయమంత్రి జనరల్ అబ్దుల్ కాదర్ సస్పెన్షన్ నేడు ఇక్కడ తెలిపారు.

జనరల్ సస్పెన్షన్ వాషింగ్టన్‌లో నారంగోజుపాటు ఉంటారు. పోలీసి యాక్షన్ ఇంటర్‌పోలు ద్వారా ఇతర దేశాలలో ఏ మేరకు జరుగుతుందో ఇతర ప్రభుత్వాలలోని జాబితాలు ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు వివరించవలసి ఉన్నదని తెల్పారు.

అమెరికాకు వెళ్లేముందు జనరల్ సస్పెన్షన్ పాకిస్థాన్ వెళ్లారు. అక్కడ శ్రీ కృష్ణమేనన్ కూడా ఈ సంగతే చెప్పమని ఆయన అన్నారు.









Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras: 22244 & 21747; Hyderabad: 42705.